REGD: NO H 18

విడిప్రతి 0-20 పై.

19-3-65 శుక్రవారం

ఉదయిని

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 11

అతివాదకమ్యూనిస్టుల అరెస్ట్

దీనిపై శాసనసభలో చర్చను మితవాద కమ్యూనిస్టులు ఎందుకు కోరినట్లు?

అతివాద కమ్యూనిస్టులను నిర్బంధించడంగురించి చర్చజరగాలని మితవాదకమ్యూనిస్టులు రాష్ట్రశాసనసభలో ఎందుకు పట్టుబట్టారో, గత మంగళవారంనాడు సభ్యులు చేసిన ప్రసంగాలవల్ల తేటతెల్లమయింది.

అతివాద కమ్యూనిస్టుల జాతివ్యతిరేక చర్యలను విధానాలను కాంగ్రెసువారిచేత

మా హైదరాబాదు
విలేఖరి

బట్టబయలుచేయించి, వారిని దూషింపచేయడానికే మితవాదులు ఈపన్నాగం వన్నారని, చర్చనందర్భంలో ఒక కాంగ్రెసు సభ్యుడుచెప్పారుకూడా. చర్చకోరడంలో అలాంటి ఉద్దేశమేదీలేదని, కమ్యూనిస్టు సభ్యులు వి.యస్. కృష్ణ, ఎస్. గిరిప్రసాద్ తమ అసమ్మతిని గట్టిగాతెలియజేశారు. అయినా దాదాపు రెండున్నరగంటలు జరిగిన ఆనాటిచర్చ ప్రధానంగా సాధించింది అంతకుమునుపూ చేసే పీమీలేదు.

ఈపారి శాసనసభ ప్రారంభమైననాటినుంచీ, కమ్యూనిస్టు సభ్యులందరూ ఏదో ఒకనందర్భంలో, అతివాదుల నిర్బంధాన్ని విమర్శిస్తుమాట్లాడనారంభించారు. కొందరు వాయిదాతీర్మానాలనుకూడా ప్రవేశపెట్టారు. సహజంగా ఈ ఎత్తుగడలను ప్రభుత్వపక్షం ఎదిరించింది. అనలు చర్చజరగడానికి వీల్లేదనేవైఖరిని కాంగ్రెసునాయకత్వం వహించింది. కాని కొందరు కాంగ్రెసు సభ్యులు ఇలా చర్చను కాదనడంలోకల ప్రమాదాన్ని గుర్తించారు. తగినంతకారణంలేకుండా, కేవలం రాజకీయప్రయోజనాలకోసమని అరెస్టులుచేశారని, ఈ విషయమై చర్చకుకూడా నమ్మకంచేయకపోవడంవల్ల ప్రభుత్వంమీద్దేశం ఇంకా విస్పష్టమైందనీ, కమ్యూనిస్టులనేసే నిందకు కాంగ్రెసు పాత్రమవుతుందని, ఈనిందనుంచి తప్పుకోవాలంటే, చర్చజరగవలసిందేనన్న అభిప్రాయాన్నిచివర్చారు. జి.సి. కొండయ్య, కాబ్దుం శ్రీరామమూర్తి, లుకలాపు లక్ష్మణదాసు ఈ సందర్భంలో కాంగ్రెసుపార్టీ నాయకుని కలుసుకొన్నారు. అర్థికమంత్రి వెన్నా రెడ్డిగారు బడ్జెటు సాధారణచర్చకు యిచ్చిన సమాధానంలో మొదటిసారిగా, కాంగ్రెసుపార్టీనాయకత్వంవైఖరిలోపడిన

—కొరవ 5.వ పేజీలో

హైకోర్టు తీర్పుదృష్ట్యా

జిల్లాలో పునర్విభజింప బడిన పంచాయతీలకు

మళ్లీ ఎన్నికలుజరగాలా?

పంచాయతీల పునర్విభజనను రద్దు చేస్తూ జిల్లాకలెక్టర్లు జారీచేసిన వుత్తరువులు చెల్లనేరవని ఆంధ్రహైకోర్టువ్యాయమూర్తులు శ్రీ బసిరెడ్డి, శ్రీ గోపాలరావు ఎక్కోజు గారలు ఫిబ్రవరి 15 తేది తీర్పుచెప్పారు. వివిధజిల్లాలనుండి దాదాపు నూరు రిట్ పిటీషన్లు దాఖలుకాగా, వాటిని విచారించి, ఈ తీర్పుయివ్వడం జరిగింది. ఈ రిట్ పిటీషన్లు రెండుమూడువందల పంచాయతీల నిర్మాణానికి సంబంధించినవట. ఇందులో ఒక్క నెల్లూరు జిల్లా వే 114.

అంచే ఈ వివాదంలో అగ్రస్థానం నెల్లూరిదేనన్నమాట. ఈ విశిష్టతకు కారణం, ఆ ఎన్నికవాతావరణ సమయంలో అప్పటి పంచాయతీరాజ్యశాఖమంత్రి దార్వరు చెన్నారెడ్డి ఈజిల్లాలోని వివిధప్రాంతాలలో పర్యటించడంగావుంటుందా అని రాజకీయవరిశీలకుల వూహాగానం. దానితో మనకిప్పుడెందుకులెండి!

నెల్లూరుజిల్లాకు సంబంధించి 114 పంచాయతీలను పునర్విభజిస్తూ జిల్లాకలెక్టరు

—కొరవ 5.వ పేజీలో

I. S. 1310

ఇండియన్ స్టాండర్డ్ ఇన్‌స్టిట్యూట్ పరిగణనను పొందిన

ఏకైక ప్రథమ నెల్లూరు సంస్థ

మా ఎండ్రిన్ 20% కు

ISI (ఇండియన్ స్టాండర్డ్ ఇన్‌స్టిట్యూట్) మార్కును ఉపయోగించుటకు లైసెన్సును పొందినామని ప్రకటించుటకు మిక్కిలి సంతోషిస్తున్నాము.

మా ఎండ్రిన్ శాంపిల్ ఢిల్లీకి తీసుకపోబడి, పరీక్షగావింపబడి,
ఇండియన్ స్టాండర్డ్ ఇన్‌స్టిట్యూటు నిర్ణయించిన
ఉన్నత ప్రమాణంలో వున్నట్లు
రుజువైనది.

ద్విగుణీకృతోత్సాహంతో ఆంధ్ర రైతాంగానికి ఇతోధికంగా
సేవజేయాలని కుతూహలపడుతున్నాము.

ఈ సంవత్సరము ఆంధ్రప్రభుత్వానికి రేటు కాంట్రాక్టు పద్ధతిపై
మా ఎండ్రిన్ 20% 18,000 లీటర్లు సరఫరాచేశాము.

వ్యాపార లావాదేవీలకు, తదితర వివరములకు మా సోల్ సెల్లింగ్ ఏజెంట్లయిన

ఆంధ్ర బోకమోల్ కంపెనీ, నెల్లూరు-2

వారిని సంప్రతించండి.

ప్లాంట్ ప్రొటెక్ట్ ప్రొడక్ట్స్ (ప్ర) లిమిటెడ్

నెల్లూరు-2

హిందీ వ్యతిరేకోద్యమ ఫలితమా ఈర్ష్యాద్వేషాల ప్రభావమా ?

అల్లకల్లోలం గావింప బడిన అరవిందాశ్రమం

కమిలనాడులో విజృంభించిన హిందీ వ్యతిరేకోద్యమం సందర్భంగా అనేకబోల్ల ఫీదత్వకృత్యాలుజరిగి ఘోరమైన నష్టం సంభవించినట్లుగానే, పాండుచ్చేరిలోని అరవిందాశ్రమానికి యీ విధ్వంసనకాండ తగిలి, హృదయవిదారకమైన హింసాయుతచర్యలుజరిగాయి. ఐతే ఈ ప్రశాంత పాండుచ్చేరి ఆశ్రమవిధ్వంసనానికి సంబంధించిన వివరాలు, వార్తలు పత్రికలకు యెందువల్లనో అంతగా యెక్కలేదుగాని, అక్కడజరిగిన నష్టం అంతాయింతాకాదని తెలుస్తున్నది.

ఆశ్రమంతో దినకాలసన్నిహితసంబంధమున్న ఈ ప్రాంతీయం వాస్తవ్యులు శ్రీ తిక్కవరపు దయాకరరెడ్డిగారిని మా విలేఖరి కల్సుకొని వివరాలుఅడుగగా ఆయనచెప్పి పదిపించేసి, ఆదృశ్యాలుతల్సుకొని హృదయము గగుర్పాటుచెందింది.

ఫిబ్రవరి 11 వేది సాయంత్రం 7 గం టలప్రాంతం అరవిందాశ్రమంమీదకు అనలు దాడి ప్రారంభమైంది. ఆ వుదయం పాండుచ్చేరి రైల్వేస్టేషన్‌నుదహించివేసినా పోలిస్ బందోబస్తు సరిగా లేకపోయినందువల్ల ఈదాడికి అవకాశం యేర్పడినట్లుంది. సాయంత్రం ప్రార్థనసమయంగనుక యెవరూ తమతమయిళ్లలోవుండరని తెల్సుకొని ఆశ్రమానికిచెందిన యిళ్ళమీదకు దాడిప్రారంభించారు. 'అనెస్టీదుకాణాన్ని' కుట్టుముట్టి అందులోని సర్వవస్తువులను దోచుకున్నారు. ఈ మకాణం ఆహారధాన్యాలకొరతలోవుల్లో పాడులకు యెంతగానో సాయపడింది. ఆ సాయానికి కృతజ్ఞత చెల్లించాల్సిందిపోయి యిట్లా దోచుకోవడం అమానుషం. ఆశ్రమానికిచెందిన యితర ఖనీజపరిశ్రమలకేంద్రాలనుకూడా నిర్వహాశపంచేశారు. నర్సింగ్‌హోంలోకి ప్రవేశించి నర్సులపర, రోగ్ పడిలోపడేసి

—కొరవ 5.వ పేజీలో

గూడూరు డి॥ ము॥ కోర్టులో

వి. పి నెం. 242/62. ఈక్వి నెం.633/51

అన్నంరెడ్డి వెంకురెడ్డి —వాది

గుండయోయిన కృష్ణయ్య వగైరాలు —ప్రతివాదులు

యాలం వాయిదా 22-3-65

నెల్లూరు డిస్ట్రిక్టు గూడూరు సబ్ రిజిస్ట్రారులో చేరిన నెల్లూరుతాలూకా బండేపల్లి పంచాయతిలో చేరిన కుప్పిపల్లి శ్రోత్రియంలోనున్న ప్రతివాదులకు హక్కు అనుభవములగల మాగాణిభూమి యార్జమాను చేసి అను ప్రదేశమునకు హద్దులు: [తూ] నబిడిబోయిన వెంకటనుబ్బయ్య భూమి కొంతవరకు, శ్రీరాములుమాన్యం కొంతవరకు [ద] శ్రీరాములుమాన్యంభూమి [ప] మనుబోలు రెవిన్యు [వు] పొదురల కాల్వ యీ హద్దులలో యు. 0-85 ట్లు. సర్కారు పాటు రు. 1000 లు.

2. కుంకుడుమానుచేను అను ప్రదేశమునకు హద్దులు: [తూ] పంటకాల్వ [ద] నన్నెం నుబ్బయ్య భూమి [ప] వన్నెం నుబ్బయ్య భూమి [వు] కొరివి క్రిష్ణయ్య భూమి ఈహద్దులలోవున్నభూమి యి0-42 ట్లు సర్కారుపాటు రు. 600 లు.

3. మర్రిమానుచేను అను ప్రదేశమునకు హద్దులు [తూ]పరికి వెంకయ్యభూమి [ద] వాది భూమి [వ.ఉ] పంటకాల్వలో హద్దులలో యి 0-20 ట్లు సర్కారు పాటు రు. 300 లు.

4. అత్తిమానుకయ్య అను ప్రదేశమునకు హద్దులు: [తూ] గోపిరెడ్డి రామమ్మ భూమికొంతవరకు, పాపచలకాల్వ కొంతవరకు [ద] పాపచలకాల్వ [ప] చెలమల పెద వెంకటనుబ్బయ్యభూమి కొంతవరకు దిన వెంకటనుబ్బయ్యభూమి కొంతవరకు [వు] గోపిరెడ్డి రామమ్మభూమి ఈ హద్దులలో యి 0-32 ట్లు. సర్కారు పాటు రు. 400 లు.

5. మిట్టమాగాణి పీతిరిచింతచెట్టుపాలి అను ప్రదేశమునకు హద్దులు: [తూ]బండి రమణయ్యభూమి [ద] నారాయణ, దిన వెంకయ్యభూమి [వ] పంటకాల్వ [వు] దిబమల దిన్న వెంకటనుబ్బయ్యభూమి ఈ హద్దులలో యి 0-51 ట్లు. సర్కారు పాటు రు. 600 లు.

—పి. ప్రభాకర శాస్త్రి, అడ్వకేటు.

గుడివాడ సబ్ కోర్టులో

బందరు సబ్‌కోర్టు వయిలు

S. C. 237 of 59 E. P. 83 of 54

దోనేపూడి రాజగోపాలరావు —డిక్రీదా॥

1. ఉప్పలపాటి రామయ్య 2. దోనేపూడి వెంకటేశ్వరరావు —జెడ్జిమెంట్ డెటర్సు.

ఈ నెంబరు డిక్రీదారీగాను బాదిగువ పెడ్యూలుదాఖలా అస్తి 12-4-65 తేది హైకోర్టువారివలన వుదయం 11 గంటలు లగాయితు వేలం వేయబడును.

పెడ్యూలు:- కృష్ణా డి॥ మొదినేపల్లి సబ్ రిజిస్టరాఫీసు మొదినేపల్లి గ్రామంలోని 1-వ ప్రతివాదికి సంపూర్ణ స్వాధీన హక్కు పత్రములుగల వేలం కావలసిన స్థిరాస్తి వివరం: రి. సర్వే నె 234/1 రులో యు 2-14 ట్లులో కాయింటు ⅛ వంతు సుమారు యు 0-34 ట్లు. హద్దులు: [తూ] కామినేని శేషగిరిరావు [ద] దిబో [ప] పోతుల వెంకటరత్నం వగైరాలు [ఉ] వరిపెల్లి శ్రీరాములు వగైరాలు. సర్కారు పాటు రూ. 1000/- లు.

—కేసూరి రామకృష్ణయ్య, అడ్వకేటు.

పసిరికలు -

- కామెర్లు

భయపడవలసిలేదు

డాక్టరు సి. రామయ్యంగారు,

రంగరాయపురం—నెల్లూరు

ఉమ్మడి రైతు

శ్రీ క్రోధి ఫాల్గుణ బహుళ విదియ

శుక్రవారం 19-3-1965

లెపు కమ్యూనిస్టులు టి

అతివాద కమ్యూనిస్టుల ఆరెస్టునుగూర్చి పార్లమెంటులోను, ఆంధ్ర శాసనసభలోను చర్చలు వుద్రేకంగా జరిగాయి. పార్లమెంటులో హోంమంత్రి శ్రీ నందా చర్చవైఖరినే అవలంబించారు. కేరళలో అతివాద కమ్యూనిస్టు దినెన్యూ లను ఎన్నికలలో పాల్గొనివ్వడం పారే పాటనే అభిప్రాయం వారి వువన్యాసములో వ్యక్తమయింది. అతివాద కమ్యూనిస్టు పార్టీమీద నిషేధం ప్రయోగించవలసి వస్తుందనికూడా వారు హెచ్చరించారు.

ఆంధ్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు చేసిన ప్రసంగం ప్రశంసనీయంగావున్నది. దేశీయ సమస్యల విషయంలో విభేదించడానికి, దేశాన్ని యింకో దేశానికి ధారబోయడానికి ఎంతో తేడావున్నదని; రాజకీయ, అయ్యప్పకాషినారాయణ అతివాదకమ్యూనిస్టులవలె దేశద్రోహులు కాదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ప్రజాస్వామ్యమీద, రాజ్యాంగంమీద విశ్వాసం లేనివారు, రాజ్యాంగ రక్షణకై వాదించడం విడ్డూరంగా వున్నదన్నారు. అత్యయిక పరిస్థితి అమలులోవున్న ఈ సమయంలో అతివాద కమ్యూనిస్టు ఖైదీల విడుదలనుగూర్చిన ప్రశ్నే లేదన్నారు. అరెస్టులవల్ల కేరళలో అతివాద కమ్యూనిస్టులకు కాలమనేది లెలిసే అరెస్టుచేశారంటే, ఈ అరెస్టులు రాజకీయ కారణాలతోజరిగినవి కాదనేది స్పష్టమవుతుందన్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి వాదం ఎంతోబలంగా, అర్థవంతంగా, ప్రజలకు వాస్తవ పరిస్థితులను తేటతెల్లం చేసేదిగా వున్నది. ఈ విషయంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి తనఅంతస్తును జాతీయస్థాయికి పెంచుకున్నారంటే అతిశయోక్తికాదు.

ఈ చర్చలలో పెక్కుమంది కాంగ్రెసు సభ్యులు దాలచక్కగా మాట్లాడారు. చర్చకు వుపక్రమించిన శ్రీ జి. సి. కొండయ్యగారి ప్రసంగం ముఖ్యమంత్రి, తదితర సభ్యుల ప్రశంసలకు, అభినందనలకు పాత్రంకావడం సంతోషదాయకం. కమ్యూనిస్టుల అయువుపట్టు జాగ్రత్తలెరిసిన వాడు కొండయ్య. వారి ఆలోచనారీతులు, విధానమార్గాలు,ఉద్రేకాలు,ఎత్తులు చక్కగా ఎరిగినవాడు కొండయ్య. అందువల్లనే అంతవిలువైన వువన్యాసం చేయగలిగాడు. గెరిల్లాపోరాటంలో తర్ఫీదుపొందిన చైనావీరుల్లు దేశంలో ఏ విధంగా పనిచేస్తుండేది వివరించాడు; అప్రమత్తంగా వుండవలసిన అవసరాన్ని గూర్చి హెచ్చరించారు. శ్రీ కొండయ్య మితవాద కమ్యూనిస్టులకుచేసిన విజ్ఞప్తి కూడా సముచితంగావుంది; దేశభద్రత వల్ల వారినికాయపీని వరిష్ఠంచేదిగా వున్నది.

ఒక రెసుగుదినవత్రిక నూదించినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ కొండయ్య వువన్యాసాలను కరవత్రాలుగా అభివేయించిందంటే, అతివాదకమ్యూనిస్టుల నిజరూపమేమిటో, వారివల్ల దేశానికి కలుగనున్న వువద్రవం ఎంత భయంకరమైనదో ప్రజలు గ్రహించుటకు అవకాశముంటుంది. దానివల్ల కమ్యూనిస్టుల దుష్ప్రచారాన్ని ఎదుర్కొనవచ్చు; ప్రభుత్వ చర్య సమర్థనీయమని రుజువుచేసుకోవచ్చు.

పార్లమెంటులోకాని, బయటకాని అతివాద కమ్యూనిస్టులు చేస్తున్న పాంగామా, వినురుతున్న నవాబు చూస్తుంటే, మన ప్రభుత్వం ఎంత బలహీనంగా వ్యవహరిస్తున్నదా అనే విచారం కలుగుతున్నది. దేశద్రోహులుగా పరిగణించిన వీరికి యింతనిర్భయంగా మాట్లాడుటకు, అందోళనచేయుటకు ధైర్యము, సాహసము ఎక్కడనుండి వచ్చిందా అనే ఆశ్చర్యం కలుగుతున్నది. అత్యవసర పరిస్థితి అంటే యింత అలుసుకావడం ప్రమాదకరం. దేశద్రోహులుగా పరిగణించి, అతివాద కమ్యూనిస్టులను జైళ్ళల్లోపెట్టిన ప్రభుత్వం, వారిని ఎన్నికలలో పోటీచేయుటకు అనుమతించడములోనే పెద్ద పొరబాటుచేసింది. దేశమనేది వొకటుంటే, స్వాతంత్ర్యమనేది వొకటి నిలిస్తే, అతర్వాతే ప్రజాస్వామ్యంగాని, మరేదైనాకాని. దానికే ముప్పు వాటిల్లుతున్నపుడు, వుదారాశయాలను మననంచేస్తూ, మీనమేషాలు లెక్కించడం భావ్యంకాదు. కమ్యూనిస్టుల, అందులో పెకింగ్‌భక్తుల స్వరూప స్వభావాలు స్పష్టంగాతెలిసిన కొందరు పెద్దమనుషులు వారివక్షంగా వకాలత్ వుచ్చుకొనివాదించడం బాధనుకల్గిస్తుంది. కాంగ్రెస్‌మీద, కాంగ్రెస్ ప్రభుత్వాలమీదవున్న గ్రుడ్డి ద్వేషంతో, తాముజేసేపని పర్యవసానమేమిటో తెలియకుండా వీరు యావిధంగా వ్యవహరిస్తున్నారేమోననిపిస్తుంది. అతివాదకమ్యూనిస్టులు ప్రత్యక్షంగా దేశానికి ద్రోహులైతే, వరోక్షంగా వీరూ విరోధులవుతారు. ఈ సత్యాన్ని వీరు గ్రహించడం జాగుంటుంది.

అతివాదకమ్యూనిస్టులవట్టమితవాదకమ్యూనిస్టులవైఖరి విచిత్రంగావున్నది. చైనా దురాక్రమణ సందర్భంలోనే తమనుండి అతివాదులు వేరైపోయారని వీరుచెప్తారు. అతివాదులు చైనాభక్తులని వీరువొప్పుకుంటారు. కేరళఎన్నికలో అతివాదులతో ఢీకొన్నారు. వారిని యితరపార్టీలవలెనే దుమ్మెత్తిపోశారు. కేరళలోగెల్చిన నంబూద్రిపాద్ మొట్టమొదటగా సంతోషించింది కాంగ్రెస్ ఓడినందుకుకాదు, డాంగే అనుయాయులు పరాజయం చెందినందుకు. వారు ఆ విషయాన్ని బహిరంగంగానే ప్రకటించారు. ఆంధ్ర అతివాద కమ్యూనిస్టుపత్రిక రైటిస్టులకు శృంగభంగం జరిగిందని అపహాళనజేసింది. ఇంత అవమానం పొందినతర్వాతకూడా మితవాదులు అతివాదులను హైనవేసుకొని,ప్రభుత్వాన్ని దుయ్యబడుతున్నారంటే, వీరి వైఖరిని శంకించవలసివస్తున్నది. చైనా దురాక్రమణను ఖండించడం అవకాశవాదంగానా, లేక హృదయపూర్వకంగా విశ్వసించారా అనే సంశయం కలుగుతున్నది. వీరూ వొకనాడు అతివాదులతో చేతులు కలిపేవారేననే అనుమానంకూడా కలుగుతున్నది. మితవాదకమ్యూనిస్టులు చైనాదురాక్రమణ విషయంలో ప్రభుత్వంతో, తక్కినరాజకీయపార్టీలతో విభేదిస్తుంటే, వారు అవిషయాన్ని మాటలతోనేగాక, చేతులతోకూడారుజువు చేసుకోవాలె. లేకుంటే వీరు అతివాదుల కంటే మేలని ప్రజలు భావించలేరు.

అతివాదకమ్యూనిస్టుల అరెస్టు దాల ఆలస్యంగా జరిగింది. దానివల్ల ఆ వర్గాలు దేశంలో బలపడి, కార్యక్రమాన్ని నిర్ణయించుకునే అవకాశంకలిగింది. ఇప్పుడు ఆ పార్టీని నిషేధించడంలోకూడా విలంబనంజరిగిందంటే అనూహితమైనవిపత్తు సంభవించవచ్చు. భారతప్రభుత్వము, హోంమంత్రి శ్రీ నందా ఈవిషయంలో వీమాత్రం కాలయాపన జరుపరనే అశిస్తాము. ——

ఈవారం విశేషాంశాలు



వదిమాసాలలో రెండు అవిశ్వాస తీర్మానాలను విజయవంతంగా ఎదుర్కొన్న ప్రధాని శ్రీ లాల్‌బహదూర్

మూడారా పాకిస్తాన్ ఎంత బరితెగింది పోతున్నదో! చైనాతో కొత్తగా జరువుతున్న నెయ్యానికి మూల్యంగా భారత ప్రాంతాలను తనప్రాంతాలుగా చూపిన కొన్ని దేశపటాలను అది యీమధ్య మళ్ళీ వాషింగ్‌టన్‌లో విడుదలచేసింది. సౌరాష్ట్రలోని కచియవార్ ప్రాంతం తమదిగా చూపడమేకాదు, పాక్ దురాక్రమణలో వున్న కాశ్మీర్ ప్రాంతంకూడా తమదేనని స్పష్టంగా ఆ పటాల్లో చూపడమేకాకుండా ఇండియాలోని జమ్ము-కాశ్మీర్ ప్రాంతానికి వల్చని వచ్చురంగుపూసి వివాదగ్రస్తమైన ప్రాంతంగా చూపింది.

పాకిస్తాన్ దేశపటాల ముద్రణద్వారా యిట్లా తప్పుడుప్రచారంచేయడం కొత్తేమీ కాదని వాషింగ్‌టన్‌లోని ఇండియా రాయబారకార్యాలయం మామూలుగా నిమ్మకు నిరెత్తినరోరణిలోచెప్పడం, క్రితంలో పాక్‌కు నిరసన తెలియజేయడంమాత్రం జరిగింది. నిరసనతెల్పుతూ కూర్చోవడం మినహా మరేమీలేదా?

' ' '

ఇంతటితో ఆగకుండా పాక్ రైఫిల్ దళాలు సరిహద్దు ప్రాంతాల్లో కాల్పులు సాగించడం యీ మధ్యన మళ్ళీ వుధృతం చేసింది. పెరుపెరి ప్రాంతంలో 600 ఎకరాలను ఆక్రమంగా స్వాధీనం చేసుకొని పాకిస్తాన్ అక్కడ శిబిరాలేసుకొనివుందని పశ్చిమ బెంగాల్ శాసనసభ్యులొకరు ప్రకటించారు. దాంతో పార్లమెంటులో ప్రశ్నలవర్షం ప్రారంభమైంది. 1958 లో భారత్-పాక్ ప్రధానులమధ్య జరిగిన వప్పందం వ్యవస్థాయీ భూమిని పాక్‌కు అప్పగించడం న్యాయబద్ధంకాదని పశ్చిమ బెంగాల్ హైకోర్టు అభిప్రాయాన్ని వ్యక్తం చేసిందికూడా. పార్లమెంటులో స్వర్ణసింగ్ సమాధానంచెప్తూ అప్పటి ఆ ప్రదానుల వొప్పందాన్ని భగ్నం చేసే వుద్దేశ్యం దాపాం కాదంటూ కొన్ని చట్టసంబంధమైన చిక్కులు పరిష్కారం అయ్యేంతవరకు ఆ ప్రాంతాన్ని పాక్‌కు అప్పగించడం జరగదన్నారు. వీమిటీ చిక్కులు? వీమిటీ వప్పందాలు?వీమిటీ అప్పగింతలు?

' ' '

చైనా-పాకిస్తాన్‌లు కూడబలుక్కొని వొక సరిహద్దు వప్పదం చేసుకోవాలని నిర్ణయించుకొన్నందుకు చైనాకు ఇండియా తీవ్రనిరసనను తెలియజేసింది. చైనాతో పాక్‌కు యేలాంటి సరిహద్దులులేవని, వాటి రెంటికీ మధ్య భారత భూభాగమైన జమ్ము-కాశ్మీర్‌వుంది గనుక అట్లాంటి సరిహద్దు ఒడంబడికలకు తావేలేదని తీవ్ర నిరసన తెలియజేసింది. కాని ఈ నిరసనలను ఖాతరుచేసే స్థితిలో వుందా చైనా?

' ' '

మాస్కోలో గతవారం జరిగిన అర్థంలేని అమెరికా వ్యతిరేక ప్రదర్శనలలో గాయపడిన నలుగురు చైనావిద్యార్థులు పెకింగు చేరుకోగానే వీరిని వీరులక్రింద జమకట్టి చైనా ప్రభుత్వం ఘనస్వాగతమిచ్చింది ట. ఎవరిపిచ్చి వారికానందం గదా!

' ' '

మద్రాసు ఆల్లర్లు నమసిపోయినట్లే. ఊటీలోమాత్రం పోలీస్‌కాల్పులు జరిగి వొకరు చనిపోయారు. 9 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

మద్రాసువిద్యార్థులు యిప్పుడు స్కూళ్లకు కాలేజీలకు యధావిధిగా హాజరవుతున్నారు.

—కొరవ 8-వ పేజీలో

కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్

నెల్లూరు, నె 2523 రు

15-3-65 తేది నుండి డిపాజిట్లపైన వడ్డీరేట్లు హెచ్చింపబడినవి. కావున ఎక్కువ పెద్దమొత్తములను మా బ్యాంకులో వుంచగోరుచున్నాము. అరు నెలలకొకసారి వడ్డీ చెల్లింపబడును.

ఫిక్సెడు డిపాజిట్లు

3 మాసములకు	సంవత్సరమునకు నూటికి	5¼%
6 మాసములకు	,, ,,	6%
12 మాసములకు	,, ,,	6¼%
24 మాసములకు	,, ,,	6½%
36 మాసములకు	,, ,,	7%
60 మాసములకు	,, ,,	7½%
సేవింగ్సు డిపాజిట్టు		4%

ఆనం వెంకటరెడ్డి, అధ్యక్షులు.

పి. కమలాకరరావు, డిప్యూటీ రిజిస్ట్రారు-ఛార్జి యిచ్చిన అధికారి,

వై. రామకృష్ణారెడ్డి, కార్యదర్శి.

లోకసంచారి

★ రష్యా-అమెరికాలు ఏకమైతేనే దక్షిణ వీత్నాం పరిష్కారం సులభం
★ అరబ్బీసీమలు-ఇజ్రాయిల్ యీవంక, జర్మనీద్వయం ఆవంక ఏకంకావాలె
★ అల్బేనియా చైనానుండి వేరైనదా?

వీత్నాం రంగంలో రాజీ అలన్యమైన కొలదీ, అమెరికాకు విరుద్ధమైన ప్రచారం సులభసాధ్యమైపోయింది గనక, గతాన్ని విస్మరించి, ఇప్పుడు అమెరికాసేన లక్కడనుంచి తరలిపోవడమే శాంతికి ప్రథమ సోపానమనే ధోరణిలో అమెరికా కానూ, ఫ్రాన్సులోనూ మేధావులశ్రేణికి

చైనాకు చెంపపెట్టు!

చైనాకు మంచి చెంపపెట్టు పెట్టింది రష్యా. మాస్కోలో అమెరికా రాయబార కార్యాలయంపై చైనా విద్యార్థులు దాడిచేసిన సందర్భంలో రష్యా పోలీసు తీసుకున్న చర్యలపై చైనా అధిక ప్రసంగి తనంగా నోరు పారేసుకోగా— "సామ్రాజ్యవాదులతో ఎట్లా పోరాడవలసింది నీవద్దనుండి పాఠాలు నేర్చుకోవలసిన దౌర్భాగ్యం మాకు పట్టలేదు. అట్టే వాగకుండా నోరు మూసుకోవడం మర్యాద" అని మందలించింది.

పిడిచి కూర్చున్న చైనాకు యీ మందలింపులొక లెక్కా!


చెందినవారనేకులు ప్రకటించడం జరిగింది. బ్రిటిష్ లేబర్‌పార్టీలోనూ అసంతృప్తి కలిగింది; అందులోని వామపక్షంవారు అమెరికా వీత్నాం నీతిని బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం బలపరచగూడదని అన్నారు. గౌరవనీయమైన (జీతంలేని) పార్లమెంటరీ సెక్రటరీ పదవినుంచి ఆపక్షానికి చెందిన ఒక సభ్యుడు రాజీనామాయిచ్చాడు-అమెరికా వీత్నాంనీతిని బ్రిటిష్‌ప్రభుత్వం ఆమోదించనందుకు నిరసనగా.

అలీన రాజ్యాలవైపునుంచి, ప్రస్తుతం రాజీ ఉద్యమం చురుకుగా సాగేట్లున్నది.

సామ్యశ్రీయైన మన ప్రధాని సూచించినట్లుగా రష్యా-అమెరికాలు అంగీకరించి వుంటే ఇప్పటికి పరిస్థితి కాలవరకు చల్లబడేది. తిరిగి, తిరిగి, అంతా అక్కడికే వస్తున్నారు: జీనివా ఒప్పందం (1954).

ఆ ఒప్పందాన్ని ఉత్తరవీత్నాం భంగపరచి, దక్షిణవీత్నాంలోని వీత్‌కాంగ్ దళాలకు సాయం, ఆశ్రయం, ఆయుధాలు —అన్నీ అందించినందువలన పరిస్థితి విషమించిందనీ, ఉత్తరవీత్నాం దక్షిణాదిపై దురాక్రమణ గావిస్తున్నదనీ అమెరికన్ల ఆరోపణ. ఈ సంగతి మనకు తెలియకమునుపే కూడా, ఎర్రచైనా వైపునుంచి జరిగే ప్రచారానికి లోనై అమెరికానే 'దోషి'గా భావిస్తున్నామేమోనని భ్రమించి, మనకు తెలియచెప్పడానికి అమెరికానుంచి దౌత్యసందారి ఆవరల్ హారిమన్ వచ్చివెళ్లినాడు.

జీనివా ఒప్పందాన్ని భంగపరచి అమెరికాసేనలను మొదటినుంచీ దక్షిణ వీత్నాంలో అమెరికావుంచిందనీ; వీత్‌కాంగ్ గెరిల్లాలు కేవలం జాతీయవాదులనీ —వారు దేశభక్తులనీ, అమెరికా పిడికిలినుంచి దక్షిణవీత్నామును విముక్తిగావించుటకై వారు ప్రయత్నం చేస్తున్నారనీ ఎర్రచీనావైపునుంచి వాదించబడుతున్నది.



బొకారో థర్మల్ స్టేషన్ దృశ్యం.

మధ్యవర్తులే ఈ రెంటినడుమ పరిష్కారము చేయగలరు. ఇంతటనైనా రష్యా-అమెరికాలు ఏకమైతే, పరిష్కారం సులభమవుతుంది. ఆ పద్ధతికి అనుకూలంగానే, ఈపంక్తులు వ్రాసే సమయంవరకు, రష్యా వైఖరి వ్యక్తమైవున్నది. వీత్నాంరంగాన సైనికచర్యలను పెంచి, రష్యా-అమెరికా మైత్రికి భంగపాటు కలగనీయవద్దని రష్యాప్రధాని కోసిగిన్ హెచ్చరికతో కూడిన విజ్ఞప్తి చేశాడు.

* * *

తనతోపాటు అమెరికాపై కత్తి దుయ్యలేదని ఆగ్రహించి, ఎర్రచైనా నాయకులు అనేకవిధాల రష్యానాయకు

—కొరవ 6 వ పేజీలో

చిత్తూరు శారదాపీఠం

శ్రీరాములురెడ్డిగారికి 'సాహిత్య రత్నాకర' బిరుదప్రదానం

ఆంధ్రదేశంలో నిత్యమూ యెక్కడో చోటచోట కవిసన్మానం జరుగుతూనే వుంటుంది. చిరస్మరణీయమైన కవులు కొందరున్నట్లుగానే చిరస్మరణీయమైన కవిసన్మానాలు యే కొద్దిగానోవుంటాయి. అట్లాంటిసన్మానమే యిటీవల విద్వత్కవి కులతిలక శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డి గారికి చిత్తూరు శారదాపీఠంవారు చేసిన సన్మానం. శ్రీ ముదివర్తి కొండమాచార్యులుగారు సన్మానోత్సవానికి అధ్యక్షత వహించారు.

మంగళవాయిద్యాలతో, మేళతాళములతో, పూర్ణకుంభముతో, వేదపారాయణముతో సదస్యులు యెదురేగి శ్రీరాములు రెడ్డిగారిని వేదికమీదకు ఆహ్వానించారు. సాహిత్యశిరోమణి శ్రీ మేటి మునిరెడ్డి, ప్రసన్నకవి శ్రీ శంకరంబాడి సుందరాచారి గారలు శాస్త్రోక్తంగా కవిగారికి పాదపూజ చేశారు. శారదాపీఠం కవిగారికి సూటవద హారరూపాయలు, నూతనవస్త్రాలతో 'సాహిత్యరత్నాకర' అను బిరుదమునిచ్చి సత్కరించింది. చిత్తూరుపట్టణంలోని వివిధ సంస్థలుతరపున పూలమాలలు సమర్పించారు. కవిగారిని పూలవర్షంలో ముంచెత్తారు.

శ్రీయుతులు పోకల ధనుంజయరావు, కొండూరు నరసింహాచార్యులు, వై. కె. వి. ఆచార్య, వై. వి. రమణారెడ్డిగారలు శ్రీ పూతలపట్టువారి 'కంబ రామాయణాన్ని' గురించి ముచ్చటించారు. అధ్యక్షులు కంబ రామాయణము, శిలప్పదికారము, మణిమేఖల, పెరిపురాణాది ద్రవిడ సాహిత్యసాగరముమథించిన శ్రీ రెడ్డిగారి పాండితీ గరిమను, ఉన్నత కవితాశిల్పాన్నిగూర్చి ప్రసంగించారు.

—కొరవ 6 వ పేజీలో

వారం... వారం... దేశ భ్రమ్మరి

* కేరళ నాటకం ఆఖరు కేమవుతుందో? ** గోవాను మహారాష్ట్రను పొందేటీరుతారు *** పెరియార్ ప్రవచనం **** ఇన్నాళ్లకు తప్పెవరిదో తేల్చాడు నంబూదిరిపాద్!

కేరళలో కాంగ్రెస్‌పార్టీ, లెఫ్టకమ్యూనిస్ట్‌పార్టీ ఎత్తుకుపైఎత్తు వేస్తున్నవి. ప్రభుత్వంలోకి తామేరావలెననిలేదు; తమకిష్టమైనవారు ప్రభుత్వాన్ని ఏర్పరిస్తే దానిని బలపరుస్తారు. వీరివలలోపడే వారున్నారు గనక ఈఎత్తులు వేస్తున్నారు.

మొదట, తనప్రభుత్వంగానీ-తన సహాయంగల ప్రభుత్వంగానీ ఆలోచనలోలేదని కాంగ్రెస్‌నాయకులన్నారు. పిమ్మట, సంజీవరెడ్డి చూపినత్రోవప్రకారం, 'క్రింద పడినా పైచేయినాదే' అని చెప్పుకోడానికి వీలుంటుంది-నామరూపాలులేకుండాకొంతకాలంవరకు కుదుటపడకపోవడం బాగాలేదు-అని భావించి, కాంగ్రెస్‌నాయకులు మేల్కొన్నారు.

ప్రెసిడెంట్‌పాలన అనే 'నిర్ణయాన్ని' తాత్కాలికంగావీడి, ప్రతిపక్షంగా వుండడానికి అంగీకారాన్ని ప్రకటించి, తమ సాయాన్ని పొందగల కమ్యూనిస్టేతర ప్రభుత్వం ఏర్పడితే బాగుండుననేవరకు వచ్చింది కాంగ్రెస్ కథ.

ఇ. యమ్. యస్. నంబూద్రిపాద్ విజయగర్వాన్ని అణచుకుని, మహా వినమ్రుడై, ముస్లింలీగ్ - సంయుక్త సోషలిస్టు పార్టీలకు విజ్ఞాపించాడు: 'మీరు ఎవరితో కలిసి ప్రభుత్వాన్నిఏర్పరచినా, మా అండ వుంటుంది, లేదా, మేము ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగల్గితే మీఅండనీయండి. మా ప్రభుత్వంలో మాపక్షమేగాక ఇతరపక్షాలు ప్రాతినిధ్యాన్ని కలిగివుండవచ్చును.'

కేరళ నాటకం ఆఖరుకేమవుతుందో చూదాం.

* * *

ఏది ఏమైనా, లెఫ్టకమ్యూనిస్ట్‌పార్టీపై

—కొరవ 7-వ పేజీలో

శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్
25-వ రజితోత్సవ యాత్ర

70/55 రోజులు కాశీ, బదరీ, కాశ్మీరు, ద్వారకలతోసహా సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర

22-4-65 తేదీ నెల్లూరునుండి స్పెషలు టూరిస్టు క్యారేజీలు, జనతా క్యారేజీలు బయలుదేరును.

70 రోజులు జనతా క్యారేజీలో 3 తరగతి రైల్వేచార్జీలు బదరీ, కాశ్మీరు, బస్సు చార్జీలు, భోజనము, కాఫీ, ఫలహారములతోసహా రూ. 575/- లు. 55 రోజులు అదే యాత్రకు టూరిస్టు కారేజియందు రూ. 550/- లు. టిక్కెట్టు 1-కి రూ. 50 లు పంపిన సీట్లు రిజర్వుచేయబడును.

వివరములకు: కె. కన్నయ్య, ఆర్గనైజరు,
శ్రీ రంగనాథ యాత్రాస్పెషల్, దాడివారిపేట, నెల్లూరు.

CORPORATION BANK

Offers increased rates of Interest on Deposits.

	per cent per annum
91 days and over but less than 6 months	5¼
6 months and over but less than 12 months	5¾
12 moths and over but less than 2 years	6¼
2 years and over but less than 3 years	6½
3 years and over but less than 4 years	6¾
4 years and over but less than 5 years	7
5 years and over upto and including 7 years	7½
SAVINGS BANK ACCOUNTS	4

74 Branches at your service

THE CANARA BANKING CORPORATION LTD.

Regd. office: UDIPI   Admn. office: MANGALORE.
(Estd. 1906)

నెల్లూరు విశేషాలు

విమర్శకుడు

నెల్లూరుజిల్లావాసి, కాకినాడ సహకార సంఘాల ఆడిట్ ఆఫీసరు శ్రీ ముమ్మిడి శెట్టి వెంకటసుబ్బయ్యగారి అదృశ్యాన్ని గూర్చి శాసనసభలో ముఖ్యమంత్రి, హోం మంత్రి యిచ్చిన వివరాలు, చేసిన ప్రకటనలు చూస్తే విచారం కలుగుతుంది. అధికార కార్యకలాప నిర్వహణలో అతను తన విధాయకికి బలియయ్యాడని లోకం కోడై కూస్తుంటే, అతను పలాయితుడని, ఎక్కడికో పారిపోయి వుంటాడని పోలీస్ రిపోర్టులమీద ఆధారపడి చెప్పడం హాస్యాస్పదంగావున్నది. గజిటెడ్ అధికార్ల ప్రాణాలకే రక్షణలేకుంటే, యిక సామాన్యుల బ్రతుకులకు రక్షణ ఎక్కడ? బయటకు ప్రకటించకున్నా, ఇప్పుడైనా అతని అంతర్ధాన వాస్తవ కారణాలను విచారింపజేసి, యిందులో అత్యాచారమేదీలేదనే నమ్మకాన్ని ముఖ్యమంత్రిగారైనా కుదుర్చుకో గలిగితే సంతోషిస్తాము.

• • •

నెల్లూరుటవున్‌లో రైలుకట్టక్రిందవున్న యిండ్లను లేవదీసి, రైనుకిరువైపుల గోడకట్టాలనే రైల్వేశాఖవారి ప్రయత్నానికి తాత్కాలికంగా విఘాతం కలిగింది. లేచిపోవలసిందిగా నోటీసులుకూడా జారీచేయబడినవి. కాని కమ్యూనిస్టులు శ్రీమతి రాజ్యలక్ష్మమ్మ, సింగరాజు రామకృష్ణయ్యగారలు దానికి అడ్డుపడినట్లున్నారు. శాసనసభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య వారికి వేరే చోట సౌకర్యం నిర్ణయమయ్యేవరకు గడువును కోరారట. ఏమైతేనేమి తాత్కాలికంగా వాళ్లను లేవదీసే ప్రయత్నం నిల్చిపోయింది. ఈనాడు వీరికి ప్రత్యామ్నాయస్థలంచూపేబాధ్యతను ప్రభుత్వం వహించడమంటే, భవిష్యత్తులో పట్టవిరుద్ధ ఆక్రమణలను ప్రోత్సహించడంగాదా? తాత్కాలికగడువుకే అయినా, యిందులో కొండయ్యగారి ప్రవేశాన్ని మేము హర్షించలేము.

• • •

మన శ్రీ గునుపాటి బాలకృష్ణారెడ్డిగారు పారిశ్రామికంగా నెల్లూరుకు ఒక పరిగణనను సంపాదించడం ప్రశంసనీయమైన విషయం. ప్లాంట్ ప్రొటెక్షన్ (ప్రొడక్ట్స్) సంస్థ తయారుజేసిన ఎంద్రిన్ భారత ప్రభుత్వ ప్రమాణాల సంస్థ గుర్తింపుకు పాత్రమైనది. పారిశ్రామికంగా వీరి అభివృద్ధిని ఆకాంక్షిస్తూ, నెల్లూరులో ఈ పరిగణను సాధించినందుకు వీరిని మరీ మరీ అభినందిస్తున్నాము.

• • •

21-3-65 తేది నెల్లూరు స్వతంత్ర పార్టీ కార్యాలయంలో జరిగే పార్టీ కార్యకర్తల, అభిమానుల సమావేశంలో రాష్ట్ర నాయకులు శ్రీయుతులు లచ్చన్న, బొగర్ల మూడి చంద్రమౌళి, వసువులేటి కోటేశ్వరరావు, ఎన్. పి. వెంకటకృష్ణయ్యనాయుడు, బెజవాడ రామచంద్రారెడ్డి గారలు వుపన్యసిస్తారట. నెల్లూరులో రాష్ట్ర మహాసభ ఏర్పాటు మున్నగు విషయాలు చర్చనీయాంశాలని కార్యదర్శి శ్రీ దనెంకుల నరసింహంగారి ప్రకటన తెల్పుతున్నది.

• • •

50, వేల రూపాయల నూర్గొరుపేట చెంగాళమ్మ ధర్మశాలకు 22తేది శ్రీ సత్య సాయిబాబాగారు(పుటపర్తి) పునాదిరాయి వేస్తారని, అందరినీ ఆహ్వానిస్తున్నారు శ్రీ కాళంగి రాజగోపాల్.

• • •

50 ఏండ్లు నిండిన నెల్లూరు వర్ధమాన సమాజానికి ఈ జూలైలో స్వర్ణోత్సవం గ్రాండుగా జరుపదలచింది, కమిటీ వివరాలు మరువారం నివేదిస్తాము.

• • •

వర్ధమాన సమాజం ఆధ్వర్యాన, 14 తేది మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రత్నావతి అధ్యక్షతన జరిగిన టాగూర్ జయంతి సభలో, కావలి కళాశాల లెక్చరర్ శ్రీ ఎం. మాధవరావు, 'విద్యావేత్తగా శ్రీ టాగూరు' అను విషయమై వుపన్యసించారు. గీతాంజలి పఠనం పోటీలో ప్రథమంగా వచ్చిన పి. యు. సి. విద్యార్థిని కుమారి తాముబూరు లక్ష్మీసుందరికి, శ్రీ పి. వి. రమణారెడ్డి తన తలిపేరుతో స్వర్ణ పతకాన్ని బహూకరించారు. పోటీలో రెండవ, మూడవవారుగా వచ్చిన శ్రీమతి బి. ఇంద్రసేన, కుమారి పి. పద్మలకు కూడా చౌడేశ్వరరావు, ఎం. మల్లికార్జున రావుగారలు బహుమతులిచ్చారు.

• • •

24 నుండి 30 తేది వరకు జరుగు నెల్లూరు మూలపేట శ్రీ వీరభద్రస్వామి త్రైవార్షిక మహోత్సవం సందర్భంలో, 28 తేది చెరువుకట్టవద్ద అగ్నిగుండం వేడుక వుంటుందట.

లక్ష రూపాయల ధాన్యం, బియ్యం పట్టుబడ్డాయి

నెల్లూరుతాలూకా అనంతపురంలో శ్రీ దొగువర్తి వెంకటసుబ్బరావుకు సంబంధించిన వేణుగోపాలస్వామి రైస్ మిల్లులో, అతనియింటిలో హైదరాబాదు సి. ఐ. డి. శాఖకుచెందిన శ్రీ పూర్ణచంద్రరావుబృందం 16 తేది మొత్తం లక్షరూపాయలు విలువచేసే ధాన్యం, బియ్యం పట్టుకున్నట్లు తెలుస్తున్నది. వెంకటసుబ్బరావుకు మిల్లులో 600 క్వింటాల్సు ధాన్యం, 200 క్వి. బియ్యం; అతనియింటిలో 880 క్వి. ధాన్యం; మిల్లులో శ్రీ బద్ది రామానుజానికిచెందిన 500 క్వి. ధాన్యం, 60 క్వి. బియ్యం పట్టుబడినవట.

కోవూరుతాలూకా జనవాయుపాళెం మిల్లులో పెళ్లకూరు రామచంద్రారెడ్డి, కలికి తులశమ్మ, మరొకరికి చెందిన 15 వేల రూపాయల ధాన్యం పట్టుబడినట్లు గూడా తెలుస్తున్నది.

మరో గొప్ప అవకాశము!
ఈ తరుణం మీదేకావచ్చు, త్వరపడుడు!!

కె. సి. చారిటీస్ రాఫిల్ "డ్రా" 30-4-65 తేది
రూ 1,15,000/- లు మొ॥ కనీసము రూ 20/- ల వరకు వివిధతరగతుల ప్రయిజులు కలక్టరు కట్టి పంచబడును.
టిక్కెట్టు చందా రూ. 1/- :: 14 టిక్కెట్లు రూ. 10/-

రూ. 40,000/- మొదలు కనీసము రూ. 50/- ల వరకు ప్రయిజులుగలవు.
డి. బి. చారిటీస్ ఫండ్ "డ్రా" 30-4-65 తేది
టిక్కెట్టు చందా రూ. 2/- :: 14 టిక్కెట్లు రూ. 21/- లు.

బొరాబతి రాఫిల్ 11-వ "డ్రా" 27-6-65 తేది
రూ. 1,10,000/- లు, కనీసము రూ. 50/- లు వరకు వివిధతరగతుల గ్యారంటీ ప్రయిజులు గలవు.
టిక్కెట్టు చందా రూ. 1/- :: 18 టిక్కెట్లు రూ. 12/- లు.

పోష్టుద్వారా టిక్కెట్లు పొందగోరువారు పేరు, విలాసములతో మణియార్డరు ద్వారా దిగువ అడ్రసుకు పంపుడు.

పూర్తివివరములకు:- N. V. ఆచారి – "శ్రీనివాస్ ట్రేడర్స్"
ట్రంకురోడ్డు(ఆఫీసు టౌనుహాలు దక్షిణపుగేటు ఎదుట) నెల్లూరు.

చావులు: హత్యా ప్రయత్నాలు

నూత్నదంపతుల ఆత్మహత్య

నెల్లూరు తాలూకాలోని ఒక గ్రామంలో క్రొత్తగా పెండ్లిఅయిన వొక యువకుడు ఎంద్రిన్‌త్రాగి యింటికివచ్చి భార్యతోచెప్పి, కన్నుమూశాడు. దిక్కుతోచని ఆ ముగ్ధ వెంటనే తానూ త్రాగి భర్త మృతకళేబరంమీదపడి తానూ ప్రాణాలుతీసుకున్నది. ఇరువురి శవాలు వొకేపాడిమీద తీసుకపోబడి, ఒకేసారి దహన సంస్కారాలు గావింపబడినవట. ఆసంఖ్యాకంగా జరుగుతున్న ఎంద్రిన్ చావులకు యిదొక సాదృశ్యం మాత్రమే! ఎంద్రిన్‌కు బలమైన విరుగుడు ఏదైనా కనిపెట్టకుంటే, ఈ విధంగా అమాయక ప్రాణాలెన్నో బలియైపోతవి. ప్రభుత్వం దీన్నిగూర్చి తీవ్రంగాఆలోచించడం అవసరం.

పెనుబల్లి హత్యాప్రయత్నం

కోవూరుతాలూకా పెనుబల్లిలో 11 తేది మధ్యాహ్నం ఉప్పాల రమణమ్మ అను స్త్రీని తిక్కవరపు సుందరరామరెడ్డి అను యువకుడు కత్తితోపొడిచి హత్యాప్రయత్నము గావించినట్లు తెలుస్తున్నది. ఆశ వదలుకున్న రమణమ్మ నెల్లూరు పెద్దాస్పత్రిలో చికిత్సపొందుతూ కోలుకుంటున్నది. రమణమ్మను సుందరరామరెడ్డి అంతకుముందు బలవంతంచేశాడని, ఆమె నిరాకరించిందని, ఆ క్రోధంతో అతను యీ అత్యాచారానికి పొడిగట్టాడని తెలుస్తున్నది.

సుందరరామరెడ్డి పరారీలోవున్నాడట, బుచ్చి పోలీస్ దర్యాప్తుజేస్తున్నది.

తరుణవాయి మానభంగం

కోవూరుతాలూకా తరుణవాయిలో తామంతిపూడి పెంచలమ్మ అను 14 సంవత్సరాల బాలికయువతిని బొప్పు వీరాస్వామి అను హరిజనయువకుడు పొలంలో బలాత్కరించి కొట్టి పీక నొక్కి మానభంగంచేశాడని, అమె స్పృహలేనిస్థితిలో నెల్లూరు పెద్దాస్పత్రిలోచేర్చబడి చికిత్స పొందుతున్నదని తెలుస్తున్నది. ముద్దయి పరారయ్యాడట.

నెల్లూరు కత్తిపోట్లు

నెల్లూరు వరితేళ్ళపేటలో మలిశెట్టి రంగనాథం 16 తేది తనభార్యను కత్తితో పొడిచి, తానుబావిలోదూకి వ్రేలాడుతుండినాడని, బయటకుతీసిందిగితే సరిగాచెప్ప లేదని, అతనిను పెద్దాస్పత్రిలోచేర్పించారని తెలుస్తున్నది. ఆమెకు 17 తేదివరకు స్పృహరాలేదట. మతిచలింపే ఈ అఘాయిత్యానికి కారణమని చెప్తున్నారు.

గూడూరు పశువుల ఆస్పత్రి

శ్రీ నన్నపరెడ్డి కృష్ణారెడ్డి ఔదార్యం

మైకావచ్చి గూడూరు స్వరూపాన్ని మార్చేసినా గూడూరు ప్రధానంగా యింకా వ్యవసాయిక పట్టణంగానే వుంటున్నది. సిరిసంపదలతోతులతూగే పట్టణమైనా ఇన్నాళ్లదాక అక్కడ పశువైద్యఆస్పత్రి భవనంలేదంటే ఆశ్చర్యంగానేవుంది. వదాన్యులు శ్రీ నన్నపరెడ్డి కృష్ణారెడ్డిగారు ఆ కొరతను తీర్చారు. గూడూరువారికి పట్టకపోయినా; కోవూరు నివాసిగా వుండి, గూడూరు మైకా ఎక్స్పోర్టరుగావచ్చి, గూడూరు పట్టణాభివృద్ధివల్ల యితోధిక శ్రద్ధాసక్తులు చూపుతున్న శ్రీ నన్నపరెడ్డి కృష్ణారెడ్డిగారి ఔదార్యసంపత్తి ప్రత్యేకంగా శ్లాఘనీయం. శ్రీ కృష్ణారెడ్డి యిచ్చిన రూ. 10, 000 విరాళంతో చక్కగా నిర్మించబడిన పశువైద్యఆసుపత్రి భవనానికి మొన్న 10 తేది రాష్ట్రపశువైద్యశాఖ డైరెక్టరు, పాలకమీషనర్ శ్రీ పి. ప్రభాకరరావు ప్రారంభోత్సవంచేశారు. శాసనమండలిసభ్యులు శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి అధ్యక్షత వహించారు.

జి. ప. ఛైర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ గూడూరు యీ ఆస్పత్రిభవనానికేగాకుండా గూడూరుకాలేజికికూడా రూ 1,25,000లు విరాళమిచ్చిన శ్రీ కృష్ణారెడ్డికి గూడూరు శాశ్వతంగా కృతజ్ఞమైవుంటుందనిచెప్తూ గూడూరు పరిసర మెట్టప్రాంతాల్లో పశుసంపదమీద ఆధారపడేవారు చాలామందివున్నారంటూ, మిత్రరాజ్యసమితి ప్రత్యేకనిధితో కేంద్ర గొఱ్ఱెలఫారమ్ అభివృద్ధికై 30 లక్షల స్కీము అమలుకు యీప్రాంతంలో విశాలమైన, అనువైన స్థలంవున్నదని, యీ విషయమై అటవీశాఖవారి సాయంతో అమలు జరిగేటట్లు చేయాల్సిందిగా అభ్యర్థించారు.

శ్రీ ఆర్. ఎల్. రెడ్డి మాట్లాడుతూ శ్రీ కృష్ణారెడ్డి 7, 8 సంవత్సరాలక్రితం నెల్లూర్లో శిశువులఆస్పత్రిభవనాన్నినిర్మించి యిచ్చారని, మళ్లీ యీ ఆస్పత్రిభవనాన్ని నిర్మించియివ్వడం చాలా ప్రశంసార్హమన్నారు.

శ్రీ నెలబల్లి సుబ్బారెడ్డిగారి తర్వాత డైరెక్టరు శ్రీ పి. ప్రభాకరరావు మాట్లాడుతూ ఈ జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన 13 లక్షల గొఱ్ఱెలలో ప్రతియేటా 3 లక్షల గొఱ్ఱెలు మద్రాసుకు ఎగుమతిచేయబడుతున్నవేగాని వాటిసంపద అభివృద్ధికై బహుముఖ ప్రయత్నమేమీ జరగడంలేదన్నారు. మన ఒంగోలు మేలుజాతిపశువులను బ్రెజిల్ దేశస్థులు హెచ్చుధరలకుకొన్ని తీసుకొనివెళ్లి అభివృద్ధిపర్చి యీనాడు 500 ఆబోతులను మనకిచ్చుటకు సిద్ధంగా వున్నారని, కాని చింతలదేవి ఫారమ్‌లో 250 మాత్రమేవున్నవని, పశుసంపదాభివృద్ధిలో మరింత శ్రద్ధతీసుకోవాల్సిందిగా కోరుతూ ఆంధ్రప్రభుత్వంవారు గొఱ్ఱెల పెంపకానికి 14 లక్షలు, ఆవులు, గేదెల పెంపకానికి 60 లక్షలు ప్రత్యేకించివున్నారని, అందుకు సంబంధించినఫారమ్‌లు నిర్వహించి అభివృద్ధిచేయాల్సింగా కోరారు.

డైరెక్టరు, అసిస్టెంటుడైరెక్టరు శ్రీ కె. వి. సత్యనారాయణగారల గౌరవార్థం మధ్యాహ్నం శ్రీ కృష్ణారెడ్డిగారు చక్కని 'లంచ్' డిన్నరు యేర్పాటుచేశారు.



నెల్లూరు రివిన్యూ క్రీడోత్సవసభవేదికమీద కలెక్టరు శ్రీ శ్రావణకుమార్, ఆయన సతీమణి, వుపన్యసిస్తున్న పర్సనల్ అసిస్టెంటు శ్రీ సుబ్బయ్యశెట్టి

పంచాంగం

కుజ వక్రత్యాగము

ఏప్రెలు 18 తేదితో వక్ర నివృత్తి.

అబ్దసంధి

మార్చి 25 తేదిమొదలు ఏప్రెల్ 9 తేదివరకు పూర్వాపర సంవత్సరసంధి.

మార్చి తిథులు

20	శని	తదియ	మ. 2-47	గం.వ.
21	ఆది	చవితి	మ. 2-40	,,
22	సోమ	పంచమి	మ. 3-20	,,
23	మంగళ	షష్ఠి	సా. 4-31	,,
24	బుధ	సప్తమి	సా. 5-51	,,
25	గురు	అష్టమి	రా. 8-03	,,
26	శుక్ర	నవమి	రా. 10-09	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

కోడెదూడ పోయింది

5 జానలెత్తు, 4 అం॥ అడ్డకొమ్ములు, తెలుపురంగు, మెడమీదమాత్రం నల్లకాకెలు నన్నతోక, 3½ సం॥ వయసు, 1 సం॥ దున్నినది. పరమటినుండివస్తూ సంగం దగ్గర తప్పించుకున్నది. జాడ తెలిపిన బహుమానముగూడాఇవ్వగలము.

జగన్నాటి సుబ్బయ్య,
c/o దువ్వూరు జానకిరామరెడ్డి,
జనమడుగు (P, O), కోవూరు తా॥
నెల్లూరుజిల్లా.

నెల్లూరు జిల్లాకోర్టులో

I. A 51 of 65 O. P. 77 of 58

కుమారి పూనూరు రజనీదేవి—పిటీషనరు.

పిటీషనరు తాను 12-11-63 తేదిన మేజరు ఐనట్లు డిక్లేరుచేసి తన గార్డియనుగా పూనూరు కోటేశ్వరీదేవిని గార్డియను పదవినుండి తొలగించవలసినదిగా కోరుతూ యీ పిటీషను దాఖలు చేసినందులకు ఆక్షేపణ నిమిత్తం 24-3-65 తేది పగలు 11 గంటలకు వాయిదా వేయబడివున్నది.

— జి. సంజీవరావు, వాది ప్లీడరు.

నెల్లూరు ప్రి॥ సబ్‌జడ్జికోర్టులో

S. C. S. No. 364 of 64

అడపాల రామచంద్రారెడ్డి —వాది.
షేక్ జానుసాహెబు, మైపాడురోడ్డు అల్లీపురం —ప్రతివాది.

ప్రాంసరీనోటు బాకీ రూ. 1038-75 లకుగా దాఖలుచేసిన యీదావా ప్రతివాదికి నోటీసుకుగా 26-3-65 తేదికి వాయిదా వేయబడియున్నది. ఆ రోజు పగలు 11 గంటలకు పైకోర్టుకు హాజరై ప్రతివాది ఆక్షేపణలు తెలుపుకొననియెడల దావా అతని పరోక్షములో తీర్మానించబడును.

— మేనకూరు మోహనరామరెడ్డి, వాది అడ్వకేటు.



నెల్లూరు రివిన్యూ క్రీడోత్సవాలలో ఛాంపియన్‌షిప్ బహుమతిపొందిన నెల్లూరు డివిజన్ అధికార్ల బృందం: కుడివైపునుండి ఎడమవైపుకు: తాసిల్దారు టి.డి.అల్‌ఫ్రెడ్, కలెక్టరు పి. వి. – వి. సుబ్బయ్యశెట్టి, డిప్యూటీకలెక్టరు డి. జగదీశ్, హుజూర్ సిరస్తదారు ఎం. రామస్వామిరెడ్డి, మెజిస్టీరియల్ హెడ్‌క్లర్క్ సి.హెచ్. వెంకటేశ్వరరావు, డిప్యూటీతాసిల్దారు రామమూర్తి.

అతివాద కమ్యూనిస్టుల అరెస్టు

(మొదటి పేజీకొరవ)

మార్పుకనిపించింది. అతివాదులనిర్బంధం గూర్చి ప్రతిపక్షం చేసినవిమర్శ ప్రసక్తికి తెస్తూ, ఈ విషయమై సభ్యులు తమ అభిప్రాయాలు వెల్లడించడానికి తగుఅవకాశం లభిస్తుందని ఆయనచెప్పారు. మరునాడు, వాయిదాతీర్మానాలకు అనుమతి నిరాకరిస్తూ, సభాపతి సుబ్బారెడ్డిగారుకూడా, వేరే రెండుగంటలు ఈవిషయాన్ని చర్చించేటందుకు కేటాయిస్తున్నాంకనుకవాయిదా తీర్మానాలపైచర్చ అనవసరమనిచెప్పారు.

ఇన్నిరకాలుగా పుష్కలమై కొనసాగిన ఈచర్చలో పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు తదితర కమ్యూనిస్టుసభ్యులు పదేపదే చెప్పినవిషయమొక్కటే– ఒక్కుమ్మడిగా దేశమంతా ఒకపార్టీకిచెందిన నాయకులందరినీ నిర్బంధించారు; ఇంతవరకూ యీ చర్యకు సంతృప్తికరమైనకారణాలేవీ ప్రభుత్వముచెప్పలేదు. భారత ప్రభుత్వ శ్వేతపత్రంలోకూడా బలమైన కారణాలేవీ యిలాంటి చర్యను సమర్థించేటటువంటి వాటిని పేర్కొనలేదు. ఐనా ఏవో కారణాలంటూవుంటే, అవి నిజమైనవని ప్రభుత్వం విశ్వసిస్తూంటే, నిర్బంధించినవారందరినీ కోర్టులలో బహిరంగంగా యెందుకు విచారణచేయరు? అని.

పిల్లలమర్రి, వి. యస్. కృష్ణగారలు తమపార్టీకి అతివాదులతోకల సంబంధం గురించిమాత్రం స్పష్టంగానే, తమ విభేదాలు మౌలికమైనవనిచెప్పారు. ఈ విభేదాల తప్పొప్పులను ప్రజలే తెల్చవలసి వుంటుందనీ, ఏనాటికైనా తామవలంబించినవంతా తప్పని వారిచేత గుర్తింపజేసి అందరం సమైక్యంకావడమే ధ్యేయమని వారుచెప్పారు.

ఇలా వారు చెప్పినప్పటికీ, అతివాదులు చైనావిషయంలో, ముఖ్యంగా భారతదేశం పట్ల చైనా అవలంబిస్తున్న సామ్రాజ్యవాదశీలమైన శత్రుత్వవైఖరిని ఖండిస్తూ ఒక్కమాటకూడా మితవాద కమ్యూనిస్టునాయకులు చెప్పలేదు. కమ్యూనిస్టులకు వున్నిహితంగావుండే ప్రతిపక్షీయులలో ఒక్క వావిలాల గోపాలకృష్ణయ్యగారే ఈ విషయమై స్పష్టంగా, విస్మాత్రం సందేహాస్పదం కానివిధంగా మాట్లాడారు.

మితవాద నాయకులను ముఖ్యమంత్రి ఒకప్రశ్నవేశారు: కేవలం చట్టసంబంధమైన (లీగలిస్టిక్) వైఖరెందుకు వహిస్తారు? మీకసలు వారితోవున్న విభేదాలేమిటి? చైనాదురాక్రమణను దురాక్రమణగా చిత్రించడంపైనేకాదా అసలు మీ కలతలు ప్రారంభమైనవి? అని.

ఈప్రశ్నకు మితవాదనాయకుల సమాధానం లభించలేదు. సభ వెలుపలకూడా లభించలేదు. అందుకే కేవలం లీగలిస్టిక్ వైఖరికే మీరు అవలంబించేట్టయితే దానికి సహాయానం లేకపోలేదని ముఖ్యమంత్రి

అన్నారు. నిర్బంధాలన్నీ భారత రాష్ట్రపతి వుత్తర్వులననుసరించి అమలుపరచబడిన అత్యవసరపరిస్థితిని పురస్కరించుకొని జరిగాయి. రాజ్యాంగంప్రకారం యిలాంటి వుత్తర్వునుయిచ్చేఅధికారం రాష్ట్రపతికి వుంది. ఇది చట్టబద్ధమైనది. ఈ వుత్తర్వు ప్రకారం నిర్బంధించినవారికి రాజ్యాంగంలోని ప్రాథమికహక్కులకు సంబంధించిన అంశాలేవీ వర్తించవు కనుక ప్రభుత్వ చర్యలో అక్రమమైనదీ, చట్టవ్యతిరేకమైనదీ యేదీలేదు అని ముఖ్యమంత్రిచెప్పారు.

ఈచర్చకు సంబంధించిన మరొక విశేషముంది. కాంగ్రెసుపక్షాన, కాస్తఆలోచనచేసి మాట్లాడిన సభ్యుడు జి. సి. కొండయ్యగారొక్కరే. కమ్యూనిస్టులు పరదేశభక్తులనీ, వారు కుట్రదారులు హింసావాదులనీ, వారికి పార్లమెంటరీప్రజాస్వామ్యంలో విశ్వాసంలేదనీ, 1948 లో వారు కొనసాగించిన హింసాకాండ ఇంకా ప్రజలు విస్మరించలేదనీ, ఇత్యాది వాదనలు మాటలు, కమ్యూనిస్టులప్రసక్తి వచ్చినప్పుడల్లాచెప్పడం అందరికీ పరిపాటి. కాని ప్రస్తుతపరిస్థితులలో మనమెదుర్కొంటున్న ప్రమాదమేమిటి, దేశంలో ముఖ్యంగా సరిహద్దులలో, సరిహద్దురాష్ట్రాలలో వున్నస్థితి, స్వదేశంలో ప్రజాస్వామికవ్యవస్థను కూలద్రోసి కమ్యూనిస్టురాజ్యాన్ని నెలకొల్పేటందుకు, చైనా రాజకీయమైన సహాయంతోనేకాక చైనాధనంతో, సుశిక్షితులైన నాయకులతో, ఎలా మన అతివాదకమ్యూనిస్టు సోదరులు కుట్రలుపన్నుతున్నదీ, చైనా ఏజంట్లు దేశంలో నలుమూలలా ఎలా పని చేస్తున్నదీ మొదలైన విషయాలగురించి ఒక్క కొండయ్యగారే ప్రసంగించారు. తరువాత పార్లమెంటులో ఈ సమస్యపైనే జరిగిన చర్చసందర్భంలో భారత అంతరంగిక వ్యవహారాలమంత్రి నందాగారు చేసిన ప్రసంగంకూడా అచ్చంగా కొండయ్యగారి ధోరణిలోనే జరిగిందన్నవిషయం ఇక్కడ గమనార్హం.

— —

అరవిందాశ్రమం

(మొదటి పేజీకొరవ)

మంటపెట్టారు. బాలల బోర్డింగ్‌హౌస్‌మీద రాళ్లురువ్వి కిటికీలు బ్రద్దలుకొట్టారు. పసిబాలలు భీతాహులై దువ్పట్లుకప్పుకొని కిక్కురుమనకుండా పడుకున్నారు. కుర్చీలు, బల్లలులాగి మంటలో పడేశారు.

దీనితో తమ విధ్వంసకదాహం చల్లారక, ఆశ్రమ ప్రధానభవనంలోకి ప్రవేశించి ఆశ్రమం పోస్టాఫీసు భవనానికి నిప్పు పెట్టారు. భవనంమొత్తం గిప్పంటుకొని ఫైళ్లు, రికార్డులయావత్తు మసిఅయిపోయింది. ఆశ్రమం మాత నివశించేగది, అరవిందుని సమాధిగదిలోకి ప్రవేశించలేదుగాని తలుపులు, కిటికీలు బ్రద్దలుచేశారు. ఆశ్రమానికి సంబంధించిన దాదాపు 40 ఇళ్లకు నిప్పంటించారు. ఈ ఘోరవిధ్వంసకకృత్యాలు దాదాపు నాలుగుగంటలు కొనసాగాయి.

ఆశ్రమవాసులుకొందరు జట్లుగాచేరి వీరితో పోరాడారు. ఆశ్రమవాసులుయిద్దరిని వివస్త్రంగా దావమోది దలితకాల్చలో పడేశారు. తర్వాత వాళ్ళు బ్రతికి బయటపడ్డారు యెట్లనో. ఇంతసేపు అరాచకం విలయతాండవంచేస్తున్నా, పోలీసులకు ఫోన్లు మీదఫోన్లుపోతున్నా వాళ్లజాడ లేనేలేదట. తర్వాత యెప్పుడో రాత్రి 11 గంటల మీదట పోలీసులురావడం, అంతా కలియజూసి కాల్పులుజరపడం, అందులోకొందరు మరణించడం జరిగింది. క్రమంగా గుంపు చెల్లాచెదరైంది. పాండుచ్చేరి కాల్పుల్లో మొత్తం 7 మంది మరణించారట.

ఈ ఆశ్రమ విధ్వంసనానికి హిందీవ్యతిరేకోద్యమానికి సంబంధమేమిటి? అరవిందాశ్రమం హిందీకి అనుకూలంకాదే? ఇది, ఎవరో గూండాలు సంఘవ్యతిరేక శక్తులు పేనుకొన్నపథకమని వేరేచెప్పనక్కరలేదు. మొదటినుంచీ కమ్యూనిస్టులు,ఉత్తరాదివారిపునికిని యేమాత్రం సహించని డి. యమ్. కె.వారు ఆశ్రమానికి బద్ధశత్రువులే. వీరి ప్రోద్బలం లేకపోయినా, వీరి పరోక్షపాత్ర లేకపోతుందా? పవిత్రమైన అరవిందుని ఆశ్రమాన్ని యిట్లా ధ్వంసంచేసి దేశానికి పెద్దమచ్చను కల్గించడంమాత్రం మిక్కిలి గర్హనీయం.

— —

హైకోర్టు తీర్పు

(మొదటి పేజీకొరవ)

27-2-64 తేది వుత్తరువుజేసారు. తిరుగా పునర్విభజనను రద్దుజేస్తూ 23-3-64 తేది మరొక వుత్తరువును జారీచేశారు. అది చెల్లనేరదని 25 పంచాయతీలకు సంబంధించి రిట్‌పిటిషన్‌లు దాఖలుచేయబడి, ఎన్నికలు జరుగకుండా స్టే యివ్వబడింది. కాని స్టే ఆర్డరు అందేలోగా అందులో 7 పంచాయతీలకు ఎన్నికలు జరిగిపోయాయి. ఇప్పుడు హైకోర్టుతీర్పువల్ల రిట్ పిటిషన్‌లు దాఖలైన 25లో ఎన్నికలు జరగకుండా నిల్చిపోయివున్న 18 పంచాయతీలకు మాత్రం ఎన్నికలు జరుగవలసివుంటుందో; లేక స్టేలు యివ్వబడి సకాలానికి అందనందువల్ల ఎన్నికలుపూర్తి అయిన 7పంచాయతీలకుకూడా తిరుగా ఎన్నికలు జరుగవలసివుంటుందో తెలియదు. 114 పంచాయతీలకూ జరుగవలసివుంటుందాఅనే అనుమానాన్నికూడా కొందరు వ్యక్తంచేయకపోవడంలేదు.

జిల్లాపంచాయతీ ఆఫీసులోవిచారిస్తే, వారూ యిదమిద్ధంగా చెప్పలేకుండా వున్నారు. వారికి జడ్జిమెంటుసకలు అందలేదు; దానిపై ప్రభుత్వఆదేశాలూ యింతవరకు చేరలేదు. అందువల్ల వారు ఏమి చెప్పలేకున్నారు. కొందరు న్యాయవాదుల అభిప్రాయాన్నిబట్టి స్టేఆర్డరు మూలంగా ఎన్నికలు జరుగకుండా నిల్చిపోయివున్న పంచాయతీలతోపాటు, ఎన్నికలు జరిగిన 7 పంచాయతీలకుకూడా ఎన్నికలు జరుగవలసివుంటుంది.ఏవిషయముత్వరలో తేలుతుంది.

నెల్లూరుజిల్లాలో హైకోర్టుస్టేలవల్ల ఎన్నికలు జరుగకుండా నిల్చిపోయిన పంచాయతీలు:– ముప్పాళ్ల, మొల్లూరు,వల్లూరు, ఈపూరు I ఎ, పడుగుపాడు, అనుమసముద్రం, కావలిముస్తాపురం, చౌకిచర్ల, బొడ్డువారిపాలెం, వెంకటరావుపల్లి, బోగోలు, పెదకొండూరు, ఉడతవారిపాలెం, కురుగొండ, బసిరెడ్డిపాలెం, లింగసముద్రం (రాపూరు తా॥), పెనుబర్తి, ఈశ్వరవాక.

స్టేఆర్డరు జారీఅయ్యేలోగా ఎన్నికలు జరిగిపోయిన పంచాయతీలు:– సోమవరప్పాడు, గండవరం, మినగల్లు, ముట్టెంబాక, కల్లూరు, చిట్టమూరు, లింగసముద్రం (కందుకూరు తా॥).

—మా. వి.

— —

రైటర్‌సత్రం తోట ఫలితం వేలం

గూడూరుకు 3 మైళ్ళ దూరమునవున్న రైటర్‌సత్రంలోని మామిడి, సపోటా, మంచినిమ్మ, దానిమ్మ, చీనీ ఫల సముదాయమైన తోటఫలితమును 4-4-65 తేది మధ్యాహ్నం 2 గంటలనుండి రైటర్‌సత్రంలో వేలం వేయబడును.

వివరములకు:– జె. లక్ష్మినారాయణ, రైటర్‌సత్రం.

17-3-65.

బలమైనవి – పొదుపైనవి – నమ్మకమైనవి.

★ ★ రస్టన్ ★ ★

రెడీస్టాకు యున్నది.

హారిజాంటల్ వర్టికల్ క్రూడాయిల్ ఇంజన్లు

1 HR; 5½-6 HP; 12 HR; 11-12 HP; 2 XHR; 14-15 HP; 3 HRO; 18-20 HP; 3 H. Ry; 26 BHP; 1 VTH-7-5 HP.

మరియు

విల్లియర్సు పెట్రోలు – కిరోసిన్ ఇంజన్లు

3-4 HP;2"X2" పంపు – ట్రాలీతో సహా.

U. K. లో తర్ఫీదుఅయిన పనివారిచేత అనుభవము కలిగిన ఇంజనీర్లచేత రస్టన్ & హార్న్‌బి (ఇండియా) లిమిటెడ్ వారిచేత తయారుచేయబడినది.

మెస్సర్సు: గ్రీవ్స్ కాటన్ కంపెనీ లిమిటెడ్ - మద్రాసు.

—: దొరకుచోటు :—

శ్రీ వెంకటేశ్వరా యింజనీరింగు కంపెనీ,

16/4ఎ. వుయ్యాలకాలువవీధి, నెల్లూరు.

(టెలిఫోన్: 350)

క్రిషి యింజనుతో అధికముగా పండించండి–
క్రిషి ఇంజను అన్ని వ్యవసాయపనులకు అనువైనది

**** "క్రిషి" ****

5–6 హార్సుపవరు కిరసనాయిలు యింజను. "డైకిన్" జపాను వారి అనుమతితో ఇండియాలో లైసెన్సుపొంది అచ్చట తర్ఫీదుపొందిన ఇంజనీర్లతో గవర్నమెంటు ఇండస్ట్రియల్ యెస్టేటులో తయారుచేయబడినది. క్రిషి 5–6 హార్సుపవరు ఇంజను 3"X2½"పంపు ట్రాలీతోసహా ఒకచోటినుండి యింకొక చోటికి తీసుకొని పోవుటకు వీలుగా చిన్నదిగా తయారుచేయబడినది.

ఆయిలుఖర్చు చాలా తక్కువ.

వెల: రూ. 2035–80 పై.

క్రిషి 5–6 హార్సుపవరు ఇంజను 4"X4" పంపుతో ట్రాలీతోసహా బిగించి యివ్వబడును.

పై యింజనుతో నడచు అకేషన్ జపానువారి మరనాగేళ్ళు – వివరములకు వ్రాయండి. ఈ ఇంజను అగ్రికల్చరల్ డైరెక్టరువారు ప్రభుత్వ తక్కావి బుణములకు ఆమోదించబడినవి. స్టాకు రెడీగా వున్నవి.

క్రిషి ఇంజన్సు (ప్రై) లిమిటెడ్,
హైదరాబాదు.

డిస్ట్రిబ్యూటర్లు: మనోహర ఏజన్సీస్,
16/4ఎ. ఉయ్యాలకాలువ స్ట్రీట్, నెల్లూరు.
ఫోన్: 350.

ప్రెస్ అప్రెంటిసులు కావాలి

జమీన్ రైతు ప్రెస్‌లో కంపోజింగునేర్చు కొనుటకు అప్రెంటిసులు కావాలి. 5, 6 ఫారములైనా చదువుకొని వుండాలి. పని నేర్చుకొను సమయాన స్టయిపెండు యివ్వ బడును. —మేనేజరు.

శూలహరిణి



పరిణామ శూలలకు (శేక) కడుపు నొప్పులకు.

వ్యాధిలక్షణము:- గర్భ గోశములోను; వెన్నెముక యందును భరింపరాని నొప్పి - గుండెలాగములో మంట, పేగులుఅరచుట, కడుపు ఉబ్బరము, పులి తేపులు, వెక్కిళ్ళు, వాంతులు, మలబద్ధకం, ఈ లక్షణములు ఉండును. వైద్యాది ఎన్ని సంవత్సరాలనుండి వున్ననూ, ఎంత సోడా వుప్పు సేవించివున్ననూ బాగుఅగును. అప రేషను అవసరంలేదు. 15 రోజుల ఔషధం రు. 21/-. రు. 5/- అడ్వాన్సు పంపాలి.

పి. సుబ్రహ్మణ్యం.

అనుభవ వైద్యశాల,

ఫోన్ : 71. నెల్లూరు-2.

నెర్వైటాల్

నరముల బలహీనత -

- రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల భస్మసంపుటిచే తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, చక్కని దేహదారుఢ్య మొసగును. నిస్త్రాణ, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లుతీత, తలతిరుగుట, పాలుమాలిక, కాళ్లు, చేతులు మంటలు, తిమ్మెరలు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో మించకు మించిన ఔషధము మరొకటి లేదు.

8 ఔ॥ సీసా 5-75 న. పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్

విజయవాడ

బ్రాంచీలు : రాజవీధి - నెల్లూరు.

రాజవీధి - గూడూరు.

బజారు వీధి - నాయుడుపేట.

తెల్లమచ్చలు

మరియు దేహముపైది ఇతర మచ్చలకు

ఎంతకాలంగానైనా లేక ఏ కారణముల వల్లనైనా దేహముపైద ఏర్పడిన మచ్చలను నివారించుటకు విశేష పరిశోధనల మూలంగా తయారైన "శ్విత్రమోచన" ఔషధము చక్కగా ఉపయోగిస్తుంది. అనేక గ్రంథాల పరిశీలన మరియు విశేష పరిశోధనల ఫలితమైన ఈ ఔషధం వాడడం ప్రారంభించిన కొద్దిరోజులలోనే తృప్తికరమైన ఫలితాన్నిస్తుంది. అనేక యోగ్యతాపత్రములు పొందినది. ధర రు. 8/- లు మాత్రం. లోపలికి పుచ్చుకొనుటకు రు. 10/-, పూర్తి కోర్సు రు. 32/- మచ్చల వివరాలు తెలుపుతూ వెంటనే మాకు వ్రాయండి. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.

భారత ప్రఖ్యాత నిపుణులు.

SARVODAYA
AUSHDHALAYA
P. O. PAKRIBARAWAN.
(GAYA.)

చిత్రసమీక్ష

అన్నిరకాల ఆకర్షణలతో, తతంగాలతో 'చూడ బుల్'గావున్న విఠలాచార్యుని చిత్రం

మంగమ్మ శపథం

'మంగమ్మశపథం' బ్రహ్మాండభాండంగా వుంది. దీన్నితీసిందెవరనుకొన్నారు? మన విఠలాచార్యగారు! విఠలాచార్యగారు తీశారంటే అది 'బ్రహ్మాండంగా' తప్ప మరోలా యెట్లుంటుందిచెప్పండి? 'బ్రహ్మాండం' అనే పదాన్ని నేను విఠలాచార్యగారి పరిభాషలోనే వాడుతున్నాను. సినిమాఅంటే ఆయనగారి నిఘంటువులో యే అర్థంస్ఫురిస్తుందో బ్రహ్మాండం అనే పదం నేనువాడుతున్నానంటే దాన్నే స్ఫురింపజేయాలనే తపన నాలోవుందని మీరుగమనిస్తేచాలు. సినిమాఅంటే ఆయన యేమేమివుండాలను కొంటారో 'బ్రహ్మాండం'అని నేనంటున్నానంటే అవన్నీ దిండువండరగా కలగాపులగమైనఅర్థంతోవాడుతున్నాననిమీరనుకొని నన్ను అపార్థంచేసుకోకుండావుంటే చాలు, అదే పదివేలు.

మంగమ్మశపథం-పూర్వం యెప్పుడో సినిమాగావచ్చిందే. ఎప్పుడో వుగతెలిసీ తెలియని బాల్యప్రాయంలోచూశానుగనుక సరిగా స్మరణకురాకపోయినా రంజన్-వసుంధరగార్ల కొన్నినన్నివేశాలు లీలగా గుర్తుకేకపోలేదు. మళ్లీ యిన్నాళ్లకు వెండితెర వేయితలల జానపద చలనచిత్రాచార్య శ్రీమాన్ విఠలాచార్యులవారు మళ్లీయిన్నేళ్ల తర్వాత 'మంగమ్మశపథం' మోజుపడి తీశారు, మన జానపదజనం మళ్లీ మోజుపడిచూడాలని. కథ వస్తుజానపదంగనుక, అనగనగాఒకరాజు, ఆరాజు వట్టి స్త్రీలోలుడు, అతికాముకుడు-అనే ధోరణిలో నడిచేకథగనుక యేమైనా చేసుకోడానికి, యేమైమైనాచూపడానికి అవకాశం బోలెడంత వుంటుందిగనుక విఠలాచార్యగారు విచ్చలవిడిగా వీరవిహారంచేస్తూ సాదాప్రేక్షకజాతి పంటపండేటట్లుగా హుషారైన సీన్లులో లెడుబొప్పించిబ్రహ్మాండభాండంగా రంజుగా చిత్రంతీసేశారు. జనంసగిచ్చినట్లు అడుగడుగునా అంచెలంచెలుగా చిరుచలిమంటలు కాచుకొన్నట్లుగా, చక్కిలిగింతలు పెట్టినట్లుగా విరగబడి చూస్తున్నారు.

ఈ ఆటలో 'మంగమ్మ'గా నటించిన జమునమ్మ-కొన్నిరీళ్లు తిరిగినతర్వాతఒక సీన్లో కాముకుడైన రాజవేషంలోవున్న ఎన్టీరామారావు ముందర - దొమ్మరసాని గారడీ అమ్మాయివేషంలో దేహంలో నిస్టాటజిక్‌పాయింట్లను పిగించిన నకిలీ ప్లాస్టిక్‌పొరలదుస్తుల్లోనగ్నంగాప్రదర్శిస్తూ మాంచిహుషారుగా మత్తుగొల్పుతూ ఖుషామత్‌గా సర్కస్‌మొగ్గలేస్తూ ఒక గారడీ బాపపాట పాడుతుంది. అందులోనుంచి మచ్చుకు రెండుమూడు చరణాలు: "నకనకనకిలీవేషం, జిల్‌జిల్‌పాటా - జిగేలు ఆటా, చికిచికి చికిలీమోసం, చంకీకొరడా, కిలాడీనేస్తా..." అని యిట్లాగమ్మత్తుగా గంతులేస్తూ నృత్యంచేస్తుంది. ఈ దృశ్యం మొత్తం సినిమాకి సింబాలికల్‌గావుంటుంది గనుక యీఆట హాల్‌మొత్తానికి యివే వున్నాయి. నకిలీవేషాలు, జిల్‌జిల్‌పాటలు, జిగేలుఆటలు, గాడిదల్లాంటి గుర్రాలమీద స్వారీలు, గుర్రప్పిల్లలాంటి ఆడపిల్లలు గుర్రాలమీద దౌడుతీయడాలు, దిండులు, గంతులు, నృత్యాలు వస్తుజానపదబాణీలో తీశారు.

అయితే ఇంత వస్తుజానపదంలోకూడా నేటి నవనాగరికపురోజుల్లో కనపడుతున్నట్లుగా కొన్ని ఆడపాత్రలకు కొన్నికొన్ని కోణాల్లో 'బ్రాసరీబాడీలు' కనపడడం ఆశ్చర్యంగొల్పినా 'ఆనంద' దాయకంగానే నేత్రపర్వంగానేవుంటుంది. కాముక రాజు ఎన్టీరామారావు రాజదర్బారు యెట్లావుంటుందంటే దట్టమైనఅట్టలకు దిక్కంగా రంగులుపులిమి నిలబెట్టినట్లుగా కనపడడం ఎట్లాంటివారికైనా కళ్లుచెదరగొట్టక యేం చేస్తుంది? ఈ ఆటలో యింకోవిశేషం. ఎన్టీరామారావు కాముకరాజుగనుక కంటికి నెదురుగాకనపడ్డ ప్రతిఆడపాత్రనల్లా 'కీ' యిమ్మని కోరతాడు. ఇది బహుశ ప్రాచీన పదకాలంనాటి రాజుల శృంగారసంస్కృతికి దర్పణప్రాయమని విఠలాచార్యుడు భావించివుండవచ్చు. తనదర్బారు-కమ్-జనానాలోవున్న డజన్లకొద్దీ డన్‌లప్‌పిల్లో లాంటి అమ్మాయిలకు ఎన్టీయార్ అనుష్ణమూ 'కీ' యిస్తూ, వాళ్లదగ్గరనుండి 'కీ' తీసుకొంటూ దట్టమైన అటవిక కామ, శృంగార రసభూయిష్టమైనపోషణ ధ్వని పాటికది దోబుచేసుకొంటూ సాగిపోతూ వుంటుంది. కొందరు మైనారిటీజనానికి యిట్లాంటివి యెబ్బెట్టుగా అనిపించక పోతాయా అనే అనుమానం వుంటేవుండొచ్చుగానియిట్లాంటి సాంకేతికనరంజామా విఠలాచార్య బ్రాండ్‌బృందంవారి ప్రతిభకు స్తంభాయమానంగావుంటూ ఆయన కళాపట్టు అవేగనుక మెజారిటీజనాన్ని జిగేలుమనిపిస్తూ, నరాల్ని జివ్వుమనిపించేటట్లున్నాయని శోకాలేకుండా చెప్పొచ్చు.

జమునమ్మ అంటే మంగమ్మకు అటు భర్తగాను యిటు కొడుగ్గాను శ్రీ ఎన్టీరామారావుగారొక్కరే డబుల్‌యాక్షన్‌చేసి నటించేశారు. ఈ రూపేణా శ్రీమాన్ విఠలాచార్యులవారు నటనపొద్దుక్రింద కొంతపొదుపును సాధించగలిగారనవచ్చు.

నరే యిక రేలంగి, గిరిజ, బాలకృష్ణ, రమణారెడ్డి, ఛాయాదేవి, అల్లు రామలింగయ్య మొదలైన హాస్యగాళ్లు జానపదఫణితిలో హాస్యాన్ని ప్రసాదించాలగనుక ఒక్క వట్టిశృంగారమేకాకుండా హాస్యాన్ని కూడా ఆస్వాదించడానికి బోలెడంత కథ నడిపించారు విఠలాచార్యులవారు – కథకులు జూనియర్ సముద్రాలసాయంతో. ఈ హాస్యగాళ్ళగుంపుమధ్య మళ్లీ చాలా కాలానికి నల్ల రామమూర్తినికూడా చూడగలిగినందుకు చాలామందికి ఒకవిధమైన అల్పసంతృప్తికల్గిందనేచెప్పాలి.

ఇకపోతే రాజవాల, అంటే సేనాధిపతి కూతురు విజయ, అంటే ఎల్విజయలక్ష్మి, ప్రధానంగా నాట్యగత్తెగనుక యిందులో ప్రత్యేకించి సేనాధిపతికూతురుకూడా గనుక కండాగిండా బాగావున్న యువతీమణిగా కంటినిండా కనపడుతుంది. అట్లాంటిఆమె ఆ జానపదరాజ్యంలో విహరిస్తుంటే మంగమ్మకుమారుడు యువరాజైన బాలయన్టీరామారావుగారి కంటబడడం, మోహించేసుకోవడం, జానపదబాణీల్లో ట్విస్ట్‌యిట్ సాంగులు పాడుకోవడం, నంగిమాటలు మాట్లాడుకొంటూ 'లౌ' చేసుకోవడం చకచకాజరిగిపోతూ కొన్ని రీళ్లు యిట్టేతిరిగిపోతాయి. ఎల్విజయలక్ష్మి మాంచి డ్యాన్సరుగనుక కథలో యువరాజును ప్రేమించిందికూడా గనుక లౌ డ్యాన్సులు చేయకుండా యెట్లుండగలదు? ఆఖర్లోచేసినడ్యాన్సు మాత్రం బాగుంది, కన్నుల పండువుగావుంది.

ఇక పాటలందామా? ఒక్కటీ కర్ణకఠోరంగాలేదు. ప్రతిదీ వినబుల్‌గానేవుంది. ఇట్లా యిన్నిరకాలతతంగాలుపెట్టి యిన్ని ఆకర్షణలుదొప్పిస్తే యిక విఠలాచార్యుని మంగమ్మశపథం చూడబుల్‌గా వుండక పోతుందా మనజనానికి? అందుకే ఎవరెన్ననుకొన్నా శోకాలేకుండా పదివారాలకు తక్కువలేకుండా యిది ఆడితీరుతుందని శపథంచేసినట్లు చెప్పగలను నేను.

— —ఐం. గో. రె.

లోకసంచారి

(3 వ పేజీ కొరవ)

లను దుర్భాషలాడినారు. ఐనప్పటికీ రష్యా నాయకులు శాంతం వహించారు.

మాస్కోలో కూడిన అనేక కమ్యూనిస్టులరాజ్యాల-పక్షాల సంప్రదింపులసభలో ఎర్రచైనా దూషణకు జవాబుచెప్పలేదు. ఎప్పటికైనా, ఎర్రచైనా నిజంగ్రహించి, దారికివస్తుందని ఆశించి, సభను సమాప్తం చేశారు.

తన బలాన్నీ, తనకిప్పుడు ప్రపంచం లోగల పరపతిని కాస్త జాగ్రత్తగానే అంచనావేసుకుని, ఎర్రచైనా అర్భాటాన్ని ఆరికట్టవలెనని రష్యానాయకులు నిశ్చయించుకున్నారని మనం ఊహించవచ్చు.

చైనా హద్దులన్నీ అతిక్రమించిందని రష్యా తెలుసుకున్నది. ప్రతిక్రియ తొందరపడిచేయరాదనేసంకల్పంతోనిదానించింది.

• • •

ఆల్బేనియా ఎర్రచైనానుంచి వేర్రెనదా? ఒక ప్రముఖపత్రిక టోక్యో విలేఖరి కథనంప్రకారం ఇందుకు అనేక సంకేతాలున్నవి.

అట్లయితే అల్బేనియాలోని కమ్యూనిస్టుపార్టీలోనూ, ప్రభుత్వంలోనూ మార్పులు సైతం రావచ్చునేమో?

నిజం నిలకడమీదగాని తెలియదు.

• • •

అమెరికా-రష్యా లేకుండాదలచుకున్నా, రెండు జర్మనీలుండేవరకు జర్మనీలో అమాయిత్యాలు, అర్భాటాలుతప్పవు. భాగ్యరాశియైన పడమటిసీమకు జనం పారిపోకుండా తూర్పుసీమ గోడ కట్టుకున్న సంగతి పాఠకులెరుగుదురు.

అది లగాయతు మరింతగా వీరిద్దరిమధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటుంది. తూర్పు జర్మనీతో రాయబారాలు జరిపే దేశాలు తమకు విరోధులని పశ్చిమజర్మనీ ఒక నిర్ణయానికివచ్చింది. తదనుసారంగా, అరబ్బీసీమలు తూర్పుజర్మనీ అధ్యక్షుణ్ణి పిలిచి సత్కరించేసరికి, సంబంధాల తెగతెంపునోటీసును పశ్చిమజర్మనీ అరబ్బీసీమలకు జారీచేసింది. పర్యవసానం?

ఇజ్రాయిల్‌సీమకు పశ్చిమజర్మనీ అనేకవిధాలుగా సాయపడుతూవుంటే, అంతరంగికంగా ఆడేపిస్తూ, బహిరంగంగా అరబ్బీసీమలు చూస్తూఊరుకున్నవి. ఇప్పుడేమంటున్నవంటే-ఇజ్రాయిల్ ప్రభుత్వాన్నిపశ్చిమ జర్మనీగుర్తిస్తే, అరబ్బీసీమలు తూర్పుజర్మనీ ప్రభుత్వాన్నిగుర్తించి దౌత్యంనడుపగలవు.

ఈ పేచీపెద్దదైతే, ఈజిప్టుకు ప్రస్తుతం పశ్చిమజర్మనీవల్ల లభ్యమయ్యే అమూల్యమైన నిర్మాణ - వాణిజ్యసాయం కొంత పోతుంది. పశ్చిమజర్మనీ వ్యాపారంలో 30 వ శాతం ఈజిప్టుతో నడుస్తున్నది. అది కాస్తా దెబ్బతినిపోతుంది.

అరబ్బీసీమలు-ఇజ్రాయిల్ ఈ వంక, రెండుజర్మనీలావంక ఏనాటికైనా ఏకమయితేనేమందిది. అందరికీ అందువల్ల శుభములే ప్రాప్తములు.

కాని ఈ వంకరటింకర వ్యాపారాలింకెన్నాళ్ళు జరుగుతవో తెలియదు.

బిరుద ప్రదానం

(3 వ పేజీ కొరవ)

కవిగారు సమాధానమిస్తూ– "కంబుని వీటకంబును క్రమకవిత్వము చెప్పనొప్పు" అంటూఆట్టికంబరామాయణాది తమిళకావ్యకాణాచులను చదివేసౌభాగ్యం తనకబ్బినదని, ఐదవతరగతి చదువుతో జీవితమున ప్రవేశించినతాను ఉపాధ్యాయవృత్తికి చాలినంత ఆంగ్లంనేర్చుకోవలసివచ్చిందని, ఆ వెనుక తమిళ-సంస్కృతపండితులతో సాంగత్యము లభించి, హరికథలనుండి ఆరంభమైన కవిత్వము ద్రవిడవాఙ్మయమును ఆంధ్రులకు పంచిపెట్టునంతవరకు సాగినదంటూ, ఇదంతా భగవదంకితమైన జీవితమని, ఈ సత్కారమును దైవానికే సమర్పించుకొంటున్నానంటూ తెలిపినారు.

శారదాపీఠం వ్యవస్థాపకులు శ్రీ కె. సభా వందనసమర్పణంచేశారు. –ఓ. వి.

అడవి ప్రకటన

ఇందుమూలకముగా ప్రజలకు తెలుపడమేమనగా నెల్లూరుజిల్లా నార్తు ఫారెస్టు డివిజనుకు సంబంధించిన పంటచెరుకు కూపులు, తాటిచెట్లు, తంగేడు చెక్క, రేలచెక్క చిల్లర ఫలసాయము, బీడియాకులు, రాతిగనులు, కావలి రేంజిలోని చాకతోపులు యీ క్రిందచూపిన వివిధ తారీఖులలో యాలం వేయబడును.

డివిజన్	వివిధ వస్తువివరం	తారీఖు	స్థలము	టైము
నెల్లూరు నార్తు	1. పంటచెరకు కూపులు	15-4-65 బేస్తవారం మరియు 16-4-65 శుక్రవారము	నార్తుజిల్లా ఫారెస్టు ఆఫీసు	ఉదయం 11 గ॥
	2. తాటిచెట్లు	27-4-65 మరియు 28-4-65 మంగళవారం బుధవారం	,,	,,
	3. తంగేడుచెక్క రేలచెక్క చిల్లరఫలసాయము	,,	,,	,,
	4. బీడియాకు	25-11-65 బేస్తవారం	,,	,,
	5. రాతిగనులు	27-4-65 మరియు 28-4-65 మంగళవారం	,,	,,
	6. కావలి రేంజిలోని చాకతోపులు	21-8-65 శనివారం	,,	,,

యాలము యితర నిబంధనలు వగైరాలు వివరములకు నెల్లూరు నార్తు ఫారెస్టు ఆఫీసుకు నేరుగాగాని టపాలుద్వారాగానివ్రాసి తెలుసుకొనవచ్చును.

—యండి. రఫియుద్దీన్, డి॥ ఫారెస్టు ఆఫీసరు.



* గొట్లగట్టునుండి పాలపొడి పరారి
* పొదలకూరు కుటుంబ నియంత్రణం-ప్రభుత్వానికి ఆనం వెంకటరెడ్డి సలహా
* సూళ్లూరుపేట త్రాగుబోతుల అఘాయిత్యం-కానిస్టేబిల్‌కు బరిసెపోటు
* కనిగిరి బియ్యం నిర్బంధాలు

కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ కార్యక్రమం—

మార్చి 19 తేది ఉదయం గూడూరు నుండి నెల్లూరు; 20 నర్సేపల్లి, ఇన్కపాలెం, రాత్రి నెల్లూరు; 21 సా. శింగరాయకొండ; 22 తేది విజయవాడ; 23 తేది మ. నెల్లూరు; 24 సా. ఆత్మకూరు; 25 కాట, సోమశిల, ఆత్మకూరు; 26 ఉ. నెల్లూరు చేరుట; 27 సా. పొదిలి; 28 తేది రాయవరం, తర్లుపాడు, పొదిలి, తాడివారిపల్లి, రాత్రి-పొదిలి; 29 తేది ఉ. 11-30 గంటలకు పొదిలినుండి నెల్లూరుచేరుట.

పాలపొడి పట్టుబడింది

పొదిలితాలూకా గొట్లగట్టునుండి రెండెడ్లబండిలో ఆలసందలబస్తాలతోపాటు రంతం ప్రయాణంచేస్తుండిన 32 పాలపొడి హ్యాకెట్లుగలబస్తాను 7 తేది తాడివారిపల్లె చెక్ పోస్టు వద్ద పోలీస్ పట్టుకున్నట్లు తెలుస్తున్నది. రాపూరు వెంకటసుబ్బయ్యకుచెందిన యీ బండిని కాడు గడుకొనుకొని, చీతిరాల లక్ష్మినారాయణ అను ఆ గ్రామానికిచెందిన వర్తకుడు ఆలసందలబస్తాలు వేసుకొని పోయినాడని, బండితోటి సదరు వెంకటసుబ్బయ్యకూడా ప్రయాణిస్తూతాడివారిపల్లెవద్దకుపోయేసరికి పశువుల మేతచెపంతో గ్రామంలోకిపోయా డని; గొట్లగట్టుమునసబురిపోర్టుపైకని పెట్టుకొనివుండిన చెక్‌పోస్టువాళ్లే పట్టుకున్నారని తెలుస్తున్నది. కేసురిజిస్టరైంది. పాలపొడి కనిగిరి ఫస్ట్‌క్లాస్‌మేజిస్ట్రేటు కోర్టు స్వాధీనం చేయబడిందట. ఆలసందలస్వంతదారైన వర్తకుడు తనకీ పాలపొడితో సంబంధంలేదని, తాను ఆలసందల బస్తాలు ఎత్తినతర్వాత బండి ఆరాత్రి వెంకటసుబ్బయ్య యింటివద్దనేవుండిందని, అతనే ఆబస్తాను వేసుకొనివచ్చాడని, బండివాడు కూడా వెంకటసుబ్బయ్యచెప్పినకూలిమనిషేనని, ఆబస్తాలో ఏ ముండినది తానుచూడలేదని చెప్తాడట. వెంకటసుబ్బయ్యకూడా తనకు తెలియదని చెప్తాడట. గొట్లగట్టు మునసబు ఈ విషయాన్ని కేర్‌సంస్థవారికి, జిల్లాకలెక్టరుకు పెలిగ్రాములద్వారా తెలియజేసాడట. కాని ఏమిటర్య జరిగిందో తెలియదు.

ఈపాలపొడి పట్టివ్వడంలో గ్రామరాజకీయాలప్రభావం ఏమైనావున్నదో ఏమో మనకు తెలియదుకాని; ఈ దుర్వినియోగం మాత్రం క్షమార్హమైనదికాదు. అమెరికా ప్రజలుఎంతోవుదారంతో, మానవకారుణ్యభావంతో వుచితంగానరఫరాచేసే పాలపొడి వంటి వస్తువులను ఈవిధంగా దుర్వినియోగం చేయడం జాతికంతా చెడ్డపేరు తెచ్చే విషయం.

—ఏ. వి.

వేదాయపాళెం బిల్డింగ్ సొసైటీ
ప్రకటన

నెల్లూరు తాలూకా వేదాయపాళెంలో శ్రీ వెంకటేశ్వర కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ యల్. నె 1293 నుగా నిర్మింపబడియున్నది.

వేదాయపాళెం యేరియాకు అనుకొని సమీపంలోయుండు ప్రదేశం యిండస్ట్రియల్ యేరియా అయివున్నది. అచ్చట ప్రస్తుతం నిర్ణయించిన జనరల్ హాస్పిటలు, గవర్నమెంటు క్వార్టర్సు, యిండస్ట్రియల్ ఎస్టేటుకు సంబంధించిన పలువిధములగు బిల్డింగులు తయారగుటయూ, అందుకు తగువగు ఎలక్ట్రిసిటీ, వాటర్ సప్లయి మొదలగు అనేకవిధములయిన సౌకర్యములు శరవేగంతో నడుస్తున్నవి.

కావున్ వేదాయపాళెం గ్రామస్తులుగాని, అచ్చట యిండ్ల నివేశస్థలములు కొనియుండు యితరులుగాని, పై సొసైటీలో షేరుదార్లుగాచేరి, అచ్చట యిండ్లు కట్టదలచువారు, అందుకు సరియగు అప్లికేషన్ ఫారములు వగైరా భర్తీ చేయించి సదరు సొసైటీ అధ్యక్ష, సెక్రటరీలకు అందజేసినట్లయిన, వారు వెంటనే తగువైన ప్రయత్నములుచేసి ప్రభుత్వంనుండి పొందవలసిన సహాయములను సదరు సంఘసభ్యులకు లభింపచేయుటకు సిద్ధముగాయున్నారు.

ఈ సంఘాభివృద్ధి నిమిత్తం పై అధికారులుకూడా యెంతో ఆదరాభిమానములను చూపుచున్నారు.

గమనిక:- పై సొసైటీకి వుత్తర ప్రత్యుత్తరములు వ్రాయువారు సదరు సొసైటీకి ఆఫీసుభూము వగైరా నిర్మించునంతవరకు,

సెక్రటరీ; శ్రీ వెంకటేశ్వర కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ,
వేదాయపాళెం, C/o 17/70 యడ్లవారివీధి, నెల్లూరు,
అని వ్రాయుచుండవలెను.

పొదలకూరు శిబిరం

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కుటుంబనియంత్రణ శిక్షణ శిబిరానికి నెల్లూరు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి అధ్యక్షులు శ్రీ ఆనం వెంకటరెడ్డి గారు 11 తేది ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో ఏర్పాటుచేయబడిన కుటుంబనియంత్రణ ప్రదర్శనశాలనుకూడా శ్రీ వెంకటరెడ్డి ప్రారంభించారు.

—తరువాయి 8-వ పేజీలో

వాతం... వాతం...
ఓక త్రిమూర్తి

(3 వ పేజి తరువాయి)

అంక్షవిధించబడుతుందనేసూచనను నందా వెల్లడించాడు! అనగా, లోగడ, అరెస్టుల సంగతి లోపాయకారీగా తెలియకున్నా, అంక్షసంగతి బహిరంగంగా ముందుగానే తెలిసిపోయింది. రెఫ్యూలుఎంతటిద్రోహులో, అంతగావారికి కలిసివస్తున్నది! కారణం? పాపంపండి, పడిపోవలెను కాలోలు! కానియండి.

' ' '

గోవాను మహారాష్ట్రులు పొందితీరారు. లేదా, పెద్దరభసచేస్తారు. మహారాష్ట్రశాసనసభలో 'గోవా మాది' అన్నారు. ముఖ్యమంత్రియే ప్రస్తావనకుతెచ్చారు. మైసూర్ లోనూ రిమారమి అంతే- ఒక్కింతభేదం- అదేమనగా, గోవాభవిష్యత్తును గోవాప్రజలే నిర్ణయించుకునే అధికారాన్ని కలిగివుండవలెనన్నారు. ఇది కేంద్రకాంగ్రెస్‌పార్లమెంటరీబోర్డు నిర్ణయానికి అనుకూలంగా వున్నది.

బొంబైకోసం మహారాష్ట్రులు గావించిన ఆందోళన మనకు తెలియదా? గోవాను వారేనావిడిచేది?

మహారాష్ట్రులంత గడుసు (మొరటు) వారు, ఆవేశపరులు మద్రాసీయులుకారు గనక పుదుచ్చేరి వేరుగానేవున్నది!

ఏమైనా, కాంగ్రెస్ మహాసంస్థలోని క్రమశిక్షణకిదొక తార్కాణం.

' ' '

పొరబడినాము. చెంపలు వేసుకుంటున్నాము. హిందీవిరుద్ధకల్లోలంద్వారా పెరియార్ పగ తీరిందని వ్యాఖ్యానించినాము; అది విపరీతవ్యాఖ్యానమనీ, సత్యదూరమనీ తేలింది. ఇందుకు మేమానందిస్తున్నాము. వినండి.

86 ఏండ్ల వృద్ధు, మిస్టర్ ఇ. వి. రామస్వామినాయకర్, దక్షిణాదిన, తమిళం మాట్లాడేజనం ఆదరంతో పెరియార్ అని పిల్చే పెద్దవాడు, 1937 లో మద్రాసులో రాజాజీ పాఠశాలల్లో హిందీచదువును నిర్బంధంచేసినపుడు యెదిరితిరిగిన ప్రథముడు. ఇప్పుడీయన 'ద్రావిడకజగం'పక్షానికి చేర్మెన్. ఈపక్షం ఎన్నికలలోపాల్గొనదు. సాంఘికంగా కృషిచేస్తుంది. మదరాస్‌రాష్ట్రంలో బ్రాహ్మణేతరోద్యమనాయకులలో యీయనొకడు. అందరు అనుకుంటారు పెరియార్ హిందీ-విరుద్ధకల్లోలానికి అనుకూలుడని— కాని ఆయన అభిప్రాయంలో హిందీని యెవ్వరు పైనుంచి రుద్దలేదు. అవిధంగా జరిగివుంటే తనకు తెలియదా?- తెలిస్తే తాను వూరుకుంటాడా? ఇప్పటిఆందోళన ఆయన అభిప్రాయంలో లోపాయకారీ శక్తులకు సంబంధించినది. జాతీయరాజకీయాలలో కామరాజ్ పలుకుబడినీ, మద్రాసులో కాంగ్రెస్‌ప్రభుత్వాన్నీ భంగపరచవలెనని దీనియుద్దేశ్యం. ఈ దుష్టచర్యలకన్నిటికీ, ఆయన అంచనాలో, రాజాజీబాధ్యుడు. పెరియార్‌సలహా ప్రభుత్వానికి యేమనగా: 1) ఆందోళనను అణచడానికి గట్టి పోలీస్‌చర్యలవసరం. 2) స్వతంత్రపార్టీపై, ద్రవిడమున్నేత్ర కజగంపై అంక్షలు విధించవలెను. 3) అల్లరినిప్రోత్సహించే పత్రికలపై నిర్బంధలను విధించవలెను. 4) కేంద్రప్రభుత్వం గందరగోళపడినట్లు కన్పించరాదు; భాషావిషయకంగా ఖచ్చితంగా తననీతిని ప్రకటించి, దాన్నిప్రకారం నిర్దాక్షిణ్యంగా నడుచవలెను.'— బొంబయినుంచి వెల్వడే 'కరెంట్' వారపత్రిక ప్రత్యేకవిలేఖరి డి. జె. కపాడియా జోగుచేసిన అభిప్రాయాల సంగ్రహంలోనుంచి వుద్ధరించబడినవి. 'కరెంట్' 6 మార్చి 1965 సంచికలో ఈవృత్తాంతం ప్రకటితమైనది. ఇంకావింటారా?

'తమిళ అరసుకజగం అధ్యక్షుడైన మిస్టర్ యం. పి. శివజ్ఞానగ్రామణి ఏమన్నాడో యెరుగుదురా? 1) గ్రాడ్యుయేట్లను కల్పేది ఆంగ్లం, దేశాన్నంతాకల్పేది హిందీ, తమిళులందర్నీ కల్పేది తమిళం. 2) తమిళాన్ని రాష్ట్రభాషచేసి, హిందీని సెకండరీ స్కూళ్లల్లో నిర్బంధంచేయవచ్చును; పై తరగతుల్లో ఆంగ్లం ఆప్షనల్ (కోరి, చదివేది) కావచ్చును. 3) తమిళానికి ప్రథమ స్థానమిస్తే, తమిళులు హిందీకి విరోధులు కారు-' అపత్రికలోనే ప్రకటితమైన వృత్తాంతం.

' ' '

చైనాప్రజలు తమదేశంలో సోషలిజాన్ని నిర్మించుకుంటున్నారు; ఇందులో అనేకపొరబాట్లుజరిగినవి; ఏదిఏమైట్లున్నా, ఇండియాపట్ల చైనా అవలంబించినవైఖరి తప్పు- కేరళలోగెల్చిన చైనాపార్టీనాయకుడైన ఇ. యం. ఎస్. నంబూద్రిపాద్ వల్కులివి! తప్పెవరిదోతేల్చాడు ముత్తానికి యిన్నాళ్లకు!

రష్యాపార్టీ యిదివరకే చైనా దురాక్రమణను ఖండించింది. ఇప్పుడు చైనాపార్టీ వారే చైనా తప్పును వెల్లడిచేశారుగనక మనం చైనామీద ప్రత్యేకంగా ప్రచారం జేయవలసినపనిలేదు!

రష్యాపార్టీ క్రుశ్చేవ్ విషయంలో స్వాతంత్ర్యాన్నీ, ధైర్యాన్నీ ప్రకటించింది. హంగరీ నాజ్ (Nagy = నాజ్ అవుతుంది పల్కితే) విషయంలో ఈపార్టీ చేర్మెన్ రష్యాచర్యను ప్రతిఘటించాడు. అంతకుపూర్వం, హంగరీలో విప్లవంవచ్చిన కొత్తల్లో జయప్రకాశ్‌నారాయణ వెల్లడించిన విమర్శనంతా పార్టీపత్రికలో ప్రకటించి, దానికి సమాధానాన్ని వివరించాడు నాటి పార్టీకార్యదర్శి కీ. శే. అజయఘోష్. ఇదంతాకల్పి, తర్వాత పుస్తకంగా ప్రకటించారు.

ఇంతేగాక, రణదివే అపార్టీలో వున్నపుడు ఆచార్యవినోబాభావే అభిప్రాయాలను అతిజాగ్రత్తగా తు-చ-తప్పకుండా పార్టీపత్రికలో ప్రకటించి, వాటిపై అంతకంటె జాగ్రత్తగా, నిదానంగా జవాబు చెప్పినాడు. ఎదటివారిని దూషించకుండా, సవ్యంగా సమాధానంచెప్పడం ప్రథమం జయప్రకాశ్-అజయ్ సంవాదం, ద్వితీయం వినోబా-రణదివే ప్రశ్నోత్తరాలు.

ప్రస్తుతం మన కథానాయకుడైన ఇ. యమ్. యస్. ఇటువంటి దుస్సాహసం ఒకటిచేశాడు. గాంధిచరిత్రను లేక పాత్రను తనకర్థమైన మార్క్సియ ధోరణిలో వివరించేప్రయత్నంచేశాడు. కొండనుత్రవ్వాడు కష్టపడి, కాని ఎలుకదక్కింది. గాంధి, టాల్‌స్టాయ్, రస్కిన్, తోరో వంటి మహాత్ములు లోకోత్తరులు. మానవజాతికి ప్రబోధకులు ఒక సంకుచితదృష్ట్యా, అట్టివారిని ధ్రిలించబూనడం వివేకిపైనవాడు చేయవలసిన పనిగాదు.

గతంలో, విరోధులు సైతం మెచ్చుకుంటూవుండిన ఇ. యమ్. యస్. గుణగణాలేమైనవి? చైనా 'తప్పు'ను ఒప్పుకోక తప్పనిదురవస్థలోకి తన్ను తానెందుకు తీయన-ఈడ్చుకునివచ్చినాడు?

ఇంతకూ రష్యా తప్పులెందగల రష్యాపార్టీ, చైనాతప్పులెందగల చైనాపార్టీ మనకు లక్ష్యమైనవి. ఈవిధంగా ప్రజాస్వామికమనేవస్తువు ఏకపక్షవిధానంలోకి ప్రవేశించింది!

కాలపురుషుని లీల వర్ణింపతరమా?

ఇల్లు అమ్మకము

నెల్లూరు సంతపేట కూరగాయలమిట్టలో మా తాలూకు వార్డు నె 11/97 వ గల యిల్లు అమ్మబడును. మొత్తము స్థలము 34 అంకణములు, అందులో కట్టబడి యిండ్లు, ముందుభాగమున సిమెంటురేకులతో అమర్చియున్నవి 3. పూరియిండ్లు 5.

శ్రీనివాసా మెటలు స్టోర్సు
(బనారస్‌హాలు ఎదురుగా)
చిన్నబజారు — నెల్లూరు.

పిండి మిషను
అమ్మబడును

నెల్లూరు కాశర్లవారివీధిలో వున్న నా తాలూకు పిండిమిషను అమ్మబడును. మిషను పారిజాది - యావత్తు సామానులతో యివ్వబడును.

గుండాల సుబ్బమ్మ,
ఆస్పత్రిరోడ్డు — నెల్లూరు

గూడూరు డి. ము. కోర్టులో

O. S. 35 of 63 E. P. 35 of 64

వేమిరెడ్డి శంకరరెడ్డి —వాది.

భాగవతుల జయరామయ్య వగైరాలు —ప్రతివాదు.

ఈక్రింద వ్రాయబడిన స్థిరాస్తిని పై కోర్టువారివల్ల 19-4-65 తేది పగలు 10 గం. మొదలు సాయంత్రం 5 గం. లోపల వేలము వేయబడును.

(1) నెల్లూరుడిస్ట్రిక్టు గూడూరు సబ్ డి. ఇలాకా గూడూరు మున్సిపాల్టీ అసెస్‌మెంటు నెం. 4888 రు. వార్డు నెం. 12, డోర్ నె 57 రు గల 15 అంకణములుగల మిద్దెయిల్లు, ఖాళీస్థలంకు హద్దులు-

[తూ] సందు వీధి; [ద] కుడుముల సుబ్బయ్య యిల్లు, ఖాళీస్థలం; [ప-ఉ] పెద్దిశెట్టి రంగయ్య ప్రహరీగోడ. ఈ హద్దుల్లోని 15 అం.కల మిద్దెయిల్లు, ఖాళీస్థలం, గూడూరు మున్సిపాలిటీ టాక్సు 107-50 బాకి సర్కారుపాట రూ 4,000 లు.

(2) డిటో గ్రామంలో నెం. 1092 రు పట్టాదాఖలా సర్వే నెం. 479/A.3 య. 0-56 ట్లు.

(3) నెం. 479/B య. 0-60 ట్లు.

(4) నెం. 891/A2 య. 0-08 ట్లు.

(5) నెం. 478/A య. 3-06 ట్లులో య. 1-53 సెంట్లకు హద్దులు- [తూ] వీరభద్రుడి మాన్యం; [ద] ఖుద్దుసా మాగాణి; [ప] బసెట్టి వెంకయ్య భూమి; [ఉ] పంట కాల్వ. ఈ హద్దులలోని య. 1-53 ట్లు. 2, 5 ఐటెములను గూడూరు బిల్డింగు కోఆపరేటివుసొసైటీవారికి 19-12-60 న పెట్టియుండు రూ. 10,000 లు ఆడుమాన బాకీకి లోబడి సర్కారుపాట 7,000 లు. వేలం వాయిదా 19-4-65, పర్దర్ హియరింగ్ 24-4-65 తేది.

—వై. రామారావు, అడ్వొకేటు.

గూడూరు డి॥ ము॥ కోర్టులో


O. P. No. 9 of 65

లేటు శ్రీపురం వెంకటనర్సింహారావుగారి వార్సు శ్రీపురం రాధాకృష్ణయ్య —పిటీషనర్లు.

శ్రీపతి పాండురంగారావు —రెస్పాండెంట్లు.

ఈ నెంబరు పిటీషనరు, లేటు శ్రీపురం వెంకటనర్సింహారావుగారికి ఆంధ్రాబ్యాంకు నెల్లూరు, హైదరాబాదు బ్యాంకులలో యుండు డబ్బు రాబట్టుకొనుటకుగాను పిటీషనరు సక్సెషన్ సర్టిఫికేటు యిప్పించమని పిటీషను దాఖలుచేసుకొన్నందుకు ఆక్షేపణలున్నవారు 15-4-65 తేది పగలు 10 గంటలకు పైకోర్టువారియెదుట హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విమర్శించి తీర్మానించబడును.

—పి. రాధాకృష్ణమూర్తి, అడ్వొకేటు.



(5 వ పేజీ కొరవ)

సమితిఅధ్యక్షుడు శ్రీ కాకాణి రమణా రెడ్డి అహూతులకు స్వాగతంచెప్తూ, సుఖ మయజీవితానికి పరిమితకుటుంబమొక్కటే మార్గమని నుడివారు. శ్రీ ఆనం వెంకట రెడ్డిగారు ప్రసంగిస్తూ ఆకలి, అనారోగ్యం, అవిద్యపోవాలంటే కుటుంబ నియంత్రణ కఠినంగా అమలుజరుపబడాలన్నారు. ఒత్తిడి, కాఠిన్యంవుంటే నిరంకుశత్వం అం టారని ప్రభుత్వం కొంత వెనకాడుతుం దంటూ, ప్రజాశ్రేయస్సుకు ఒకచట్టాన్ని కట్టుదిట్టంగా అమలుజరిపితే అది ప్రజా ప్రభుత్వంకాకుండా పోతుందా? అని శ్రీ వెంకటరెడ్డి ప్రశ్నించారు. కుటుంబనియం త్రణ సందేశం పేదప్రజలలోకి పోలేదని, ఈ కార్యక్రమాన్ని కట్టుదిట్టాలతో ఆచర ణలో పెట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. డాక్టరు పి. ప్రభాకరరెడ్డి కుటుంబనియం త్రణం అమలుజరుపు పద్ధతులను వివరిం చారు. శ్రీ ఎం. రమణయ్య ఎం. ఎ. వం దనసమర్పణం గావించారు. —సింగ్

సూళ్లూరుపేట వార్తలు

గత 21 తేది మధ్యాహ్నం తప్పత్రాగిన బొమ్మిరి నాగయ్య అనువ్యక్తి ముత్తు అను నతణ్ణి బరిసెతో పొడిచినట్లు; ఈ సంగతి తెలిసి నాగయ్యను పట్టుకోబోయిన పోలీస్ హెడ్ కానిస్టేబిల్ మీదకూడా బరిసెనుదూసి నట్లు, అది ఆ కానిస్టేబిల్ వెల్లింగుకు గుచ్చుకొని, రింగుఎగిరిపోయినట్లు తెలుస్తు న్నది. నాగయ్య అదృశ్యుడై పడమటి కండ్రిగలోవుండగా 24 తేది సర్కిల్ ఇన్ స్పెక్టరు, సబ్ఇన్ స్పెక్టర్లు తమబృందంతో పోయి అరెస్టుచేశారట.

, , ,

షేక్ నబీసాహెబు అనువ్యక్తి కలగుంట నుండి 9 తేది రిక్షాలో రెండు మోటారు ట్యూబులనిండా సారాయి తెస్తుండగా సూళ్లూరుపేటపోలీసువట్టుకొనికేసు పెట్టగా, రిక్షావాడికి 2 నెలల శిక్ష విధించబడింది; నబీసాహెబు నేరం ఒప్పుకోనందున 15 రోజులు రిమాండు యివ్వబడింది.

, , ,

గ్రామాలెల్లుంబంగళాకు వ ద మ ట గా జంటగావున్న కల్లు-సారా అంగళ్లు; కోళ్ల మిట్ట, మన్నారుపోలూరులోని సారాయి అంగళ్లు బాహాటంగా జరగడం ప్రొహిబి షన్ వాళ్లకు తెలియదంటారా? ఎంత అన్యా యమైతేమాత్రం కంచే చేనును మేయ డమా?

, , ,

1964 డిసెంబరులో గూడూరు డిప్యూ. ఎస్. పి. తనసిబ్బందితో దాడి చేసి సూళ్లూరుపేట శృంగారపువీధిలో వ్యభిచార గృహం నడుపుతుండిన ఎన్. సీతా రామయ్యను, ముగ్గురు స్త్రీలను పట్టుకొని కేసుపెట్టగా; గూడూరు జిల్లామునిసిఫ్ మేజస్ట్రేటు శ్రీ జె. పి. ప్రసాద్‌గారు సీతా రామయ్యకు ఒకసంవత్సరం కఠినశిక్ష విధిస్తూ 10 తేది తీర్పుచెప్పారు. స్త్రీలకు ముగ్గురికి తలా రూ 50ల జరిమానావేశిం చారు.

, , ,

20 వేల రూపాయలుఖర్చుపెట్టి గత సంవత్సరం నిర్మించిన మన్నారుపోలూరు పాఠశాల భవనంలో కొంతభాగం 3 తేది మిట్టమధ్యాహ్నం కాలిపోయింది. ఇది ప్రమాదమో, దుర్మార్గమో తెలియుటలేదు. — మా. వి.

కందుకూరు వార్తలు

వేసవికంటేముందే నీటికఱవు ప్రవే శించింది. హోటళ్లకు సరఫరాచేసే పీపాల వాళ్లకుపోగా, ప్రజలకు అడుగు బురదనీళ్లు మిగులుతున్నాయి. పీపాలవాళ్లు పూరిచెలు వల బావులనుండి తెచ్చుకుంటే, పట్టణం లోని ప్రజలకు కొంత సౌకర్యంగా వుంటుంది. ఏమైనా ఈ సంవత్సరం నీటి ఎద్దడి తీవ్రంగా వుండబోతుంది. పంచా యతీ తగినజాగ్రత్త వహించడం అవసరం.

, , ,

డిప్యూ. ఎస్. పి. శ్రీ ఎల్. ఎస్. రెడ్డి హైదరాబాదు క్రైంబ్రాంచికి బదిలీచేయ బడిన సందర్భంలో, కందుకూరుక్లబ్‌వారికి అల్పాహారవిందుతో వేడ్కోలిచ్చింది. శ్రీ ఎల్. ఎస్. రెడ్డి వుత్సాహవంతుడు, కార్య దక్షుడు. వారి బదలీ కందుకూరు పౌరులకు కొరతను కల్గించింది.

, , ,

కందుకూరు జిల్లామునిసిఫ్ మేజస్ట్రేటు కోర్టులో వరికుంటపాడుసమితి మాజీఅధ్య క్షుడు శ్రీ ధనెంకుల నరసింహంమీద పెట్ట బడిన కేసువిచారణలో ప్రాసిక్యూషను భాగంపూర్తిఅయి; డిఫెన్సు విచారణకు మార్చి 18 తేదికి వాయిదావేయబడివున్నది.

, , ,

నమ్మస్తు జారిచేసినా హాజరుకాలేదని కావలి కోఆపరేటివ్ డిప్యూటిరిజిస్ట్రారు శ్రీ రామనాధం ఎల్లమంద (కందుకూరు), నవ్వుల శ్రీనివాసులు (లింగసముద్రం) మీద మోపిన అభియోగాలను జిల్లాముని సిఫ్ మేజస్ట్రేటు శ్రీ టి. వి. శేషాచార్యులు గారు విచారించి, చెరిపొక వందరూపా యలు జరిమానాలువిధిస్తూ తీర్పుచెప్పారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌పక్షంగా రెం డవ ఎ. పి. పి. శ్రీ మహమ్మద్ హైదర్; ముద్దాయిలపక్షంగా శ్రీ చెన్నకేశవులు, శ్రీనివాసులునాయుడుగారలు వాదించారు. —మా. వి.

కనిగిరి బియ్యం

నెల్లూరు, గుంటూరుజిల్లాలనుండి మంచి రకాలబియ్యం కుప్పతిప్పలుగా మార్కెటుకు వచ్చి, వినియోగదార్లకు హాయిగావున్నది. నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ లింగరాయకొండ బ్రాంచినుండి అక్కళ్లబియ్యం ఒక్కోవ్యాపారస్తుడికి 6 టన్నులవంతున కేటాయిస్తూ, ఆసరకును వారంరోజులలోగా తీసుకపోకుంటే అలాంటి వారి లైసెన్సులను రద్దుచేయవలసివుంటుం దని కందుకూరు డిప్యూటీకలెక్టరు శ్రీ జె. ఎస్. రాజేంద్రరావుగారు నోటీసులు జారీచేశారు. ఈ బియ్యంకంటే స్వేచ్ఛా మార్కెట్‌లో లభ్యమయ్యేబియ్యం క్వాలిటీ లోను, ధరలోనూ అనుకూలంగా వున్నం దున, మార్కెటింగుసొసైటీబియ్యం తెప్పు కొనుటకు వెనుకాడుతున్నారు. ఫలితంగా, న్యాయమైనధరకు కావలసినన్ని బియ్యం దొరుకుతున్న ఈ సమయంలో, ఇలాంటి నిర్బంధాలు మరలా పరిస్థితిని గడ్డుగావించ గలవేమోనని ప్రజలు భయపడుతున్నారు. ప్రభుత్వజోక్యం ఎంత తక్కువగా వుంటే అంతమంచిది. —మా. వి.

ముప్పాళ్ల బస్సులు

నటీరియావారి యీబస్సులు ముప్పాళ్ల వరకు రాకుండా కందుకూరునుండే తిరిగి పోతున్నవి. ప్రయాణీకులు బస్సులువస్తా యని గంటలపర్యంతం కాచుకొనివుండి, కడకునిరాశతో యింటికితిరిగిపోతున్నారు. ఎంతో అసౌకర్యానికి, నష్టానికి గురియవు తున్నారు. బస్సులు ముప్పాళ్లకు ఈ విధంగా ఎందుకు రావడంలేదో తెలియదు. ఇది యజమానులకు తెలిసి జరుగుతున్నదో; లేక బస్సువారకర్లు ఈ పనిజేస్తున్నారో తెలి యదు. యజమానులు ఈ లోటును సవ రించలేకపోతే, ఆర్. టి. ఓ. గారైనాచర్య తీసుకోగలరని ఆశిస్తాము. —బి. నరసింహారావు

— —

ఈ వారం విశేషాలు

(2 వ పేజీకొరవ)

స్వల్పప్రతిఘటనలుజరిగినా విద్యార్థులు పూర్తిగానే హాజరవుతున్నారు.

, , ,

కేరళరాష్ట్రంలోని కోజికోడ్ జిల్లా తానూర్‌లో ముస్లింలీగ్ అభ్యర్థి గెల్చిన సందర్భంగా ప్రదర్శనలలో జరి గిన అల్లర్లవల్ల పోలీస్‌కాల్పులు జరిపి నప్పుడు ఇద్దరికి గాయాలు తగిలాయి.

, , ,

కేరళలో ఏ పార్టీవారి మంత్రివర్గం వుండేటట్లులేదు. కాంగ్రెసు ప్రతిపక్షంలో కూర్చుంటానని చెప్తున్నది. కాంగ్రెసేతర పార్టీల్లో దేనికీ మంత్రివర్గంఏర్పరచేసంఖ్యా లేనట్లు గవర్నర్ మొన్న అన్నిపార్టీల వారితో సంభాషించినపుడు తేటతెల్లమైంది. గవర్నరు యీవిషయమై కేంద్రానికి తమ రిపోర్టును పంపనున్నారట. నాలుగైదు రోజుల్లోనే తేలిపోతుంది – మంత్రివర్గం ఏర్పడడమో లేక గవర్నర్‌పాలనే కొన సాగడమో!

, , ,

కేంద్రమంత్రివర్గంపై పి. యస్. పి. సభ్యులు శ్రీ ఎస్. ఎన్. ద్వివేది ప్రవేశ పెట్టిన అవిశ్వాసతీర్మానం గెలుస్తుందని యెవరూ అనుకోలేదుగాని, యింత మరీ తక్కువఓట్లువస్తాయని యెవరూ వూహించ లేదు. 44–315 ఓట్లు తేడాతో యీ అవి శ్వాసతీర్మానం వీగిపోయింది. గతంలో నెహ్రూమంత్రివర్గంపైవచ్చిన అవిశ్వాసతీర్మా నానికి 61 ఓట్లు, సెప్టెంబరులో శ్రీ శాస్త్రి మంత్రివర్గంపైవచ్చిన అవిశ్వాస తీర్మానా నికి వచ్చిన 50 ఓట్లుకంటే యిది మరీ తక్కువే.

ఒరిస్సా నాయకులపైవచ్చిన ఆరోప ణలు, అందుకు ప్రభుత్వంతీసుకున్న చర్యలు– ఇదే ఆవిశ్వాసతీర్మానానికి ప్రధానవాహిక. దీనిపై ఏమిచేయాల్సి అంతా యిదివరకే చేసేశామని ప్రభుత్వం వాదించడమూ, ప్రభుత్వంచేసింది చాలదని ప్రతిపక్షాలు వాదించడమూజరిగినా, దీనిపై యెక్కడేసినగాంగలి అక్కడేవుందిప్పుడు. ఎవరూ సట్లుబారలేదు.

, , ,

అరబ్‌రిపబ్లిక్ అధ్యక్షులుగా మళ్ళీ శ్రీ నాసర్ ఎన్నికయ్యారు. నాసర్‌ఒక్కరే యీ ఎన్నికలో నిల్చినఅభ్యర్థి! ఓటర్లను ప్రశ్నిస్తారు– 'మీరు నాసర్‌ను అధ్యక్ష లుగా అంగీకరిస్తారా?' అని. 'అవును' అంటే ఎర్రపత్రంపై ఓటుచేస్తారు. 'కాదు' అంటే నల్లపత్రంపై ఓటుచేస్తారు. దీన్ని కూడా ఎన్నిక అంటారా?

— —

ప్రభాత చికిత్సాలయము

కాజానర్పు (పుట్టకురుపులు) యాఫ్ సన్ను, ఆల్లపద్పు మర్మస్థానములోని, లూట్లు, రణములు, మొలలు, హెర్నియా, అప్పెండిసైటిస్సు, కిడ్నీస్‌లో రాళ్లు శుద్ధ కట్టుట, హైడ్రోసిల్సు (బుడ్డలు) వరిబీజ ములు మొదలగు క్రానిక్ వ్యాధులు అవశే షణలేకుండా నెమ్మది గాబడియున్నవి. ఇట్టి వ్యాధులుగల ప్రజలు ఈక్రింది అడ్రసుకు వచ్చి నెరులోచూపించి పరీక్షాంతరము ఔషదసేవచేసి ఆరోగ్యమును పొందు దురుగాక!

—: అడ్రసు :—

డా॥ కె. యం. సుబ్రహ్మణ్యం L. M. P.

రిజిష్టరు G. O. M. S. 617/61 హెల్తు వార్డు నె 16 రు, డోరు నె 213 రు, ఆచారివీది – నెల్లూరు.

విశాఖపట్నం జిల్లాజడ్జికోర్టులో

O. P. No. 18 of 1965

(1) అబీబుల్లాఖాన్ (2) మొహిద్దీన్‌ఖాన్ (3) షాబుద్దీన్‌ఖాన్ (4) రాజుద్దీన్‌ఖాన్ (5) జలాలుద్దీన్‌ఖాన్ (6) మొర్తాదుబీగం (7) దిలిషాద్ బీగం (8) పెరోషాబీగం (9) సఫీల్ సుల్తానా (౧) కాషాద్‌బీగం

పై నుదహరించిన పిటీషనర్లు చనిపోయిన తమతండ్రిగారగు మహమ్మదు మొహిద్దీన్‌ఖాన్ తన జీవితముమీద చేసిన Policy నె 17556 రు గల జీవితభీమా (లైఫ్ ఇన్సూరెన్సు)సొమ్ము రూ. 6,000/- తాము పొందుటకుగాను సక్సెషన్ సర్టిఫి కేటు యిప్పించకోరి పై నెంబరు పిటీషను దాఖలుచేసియున్నారు. ఎవరికైనను ఏదైన అభ్యంతరముగాని వున్నయెడల 6–4–65 తేది పగలు 11 గంటలకు కుద్దునగాని వకీలుగారిద్వారాగాని పైకోర్టులో హాజరై మనవిచేసుకోవలెను.

—యం. ఆర్. ఆర్ మాధవరావు,
పిటీషనరు అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. C No. 640 of 1964

కంచర్ల వెంకయ్యనాయుడు —వాది.
సైద్ జాఫర్‌సాహెబ్ —ప్రతివాది.

ఇందువల్ల ప్రతివాదికి తెలియచేయడ మేమనగా: పై నెంబరు వాది ప్రతివాది మీద ప్రోనోటునుబట్టి దావాచేసివున్నాడు. ప్రతివాదికి నోటీసు నిమిత్తం 29–3–65 తేదికి వాయిదావేయబడివున్నది. ఇందును గురించి యేదైనా ఆక్షేపణలున్నయెడల పై వాయిదారోజున పగలు 10 గంటలకు హాజరై తెలుపుకొనవలెను.

—జి. వెంకయ్యనాయుడు, అడ్వకేటు.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిశీవరు కోర్టులో

కందుకూరు డి. ము. కోర్టు ఐ. పి. 2/62 పెరకం సుబ్బరాయుడు-తండ్రి సుబ్బయ్య చేవూరుగ్రామము, కందుకూరు తాలూకా —ఇన్‌సాల్వెంటు.

పై నెంబరులో యిన్‌సాల్వెంటువల్ల రావలసిన బాకీలకుగాను యీ ఆఫీసులో దాఖలు చేసియుండు క్రెడిటర్లబాకీ రుజువు పత్రములనుగురించి యే క్రెడిటరయినా ఆక్షేపణచేయునెడల సదరు ఆక్షేపణను యీ ఆఫీసులో 31–3–65 పగలు 2 గంటలలోగా చేయవలెను.

—బి. విశ్వనాధం,అఫిషియల్ రిశీవరు

మామిడితోట ఫలితము

వేలం

గూడూరుతాలూకా కోటపమీపం కొండలి గ్రామంలోవున్న శ్రీమతి మారెంరెడ్డి సులోచనమ్మ, శ్రీ ఆల్ల రెడ్డి విజయకుమార రెడ్డి గారల తోటాకు షుమారు 135 ఎకరముల వివిధరకములైన మామిడి చెట్లు వగైరా ఫలితమును 4–4–65 తేది మధ్యాహ్నం 2 గం. నుండి గూడూరు సమీపమునవున్న రైటర్ సత్రంలో వేలం వేయబడును.

పలయువారు నా అనుమతినిపొంది వేలమునకు పూర్వము తోటలోని ఫలితము వగైరాలను ముందు చూచుకొనవచ్చును.

పాడదలచినవారు పాట మొత్తంములో నూటికి 25 వంతులు ధరావత్తును డిపాజిట్ చేసి పాట పెట్టుకోవలెను.

మిగతా వివరములు వేలం సమయమున తెలియచేయబడును.

ఇట్లు,
మాలెపాటి రాఘవరెడ్డి,
కొండలి. 17–3–65.

త్వరలో—

డీలక్స్ కాఫీని

నిర్మల షాపుపైనే త్రాగవచ్చు

మా షాపు మిద్దెమీదనే మా డీలక్సు కాఫీని మా ఖాతా దార్లకు రుచిచూపించే ఏర్పాట్లుచేస్తున్నాము. సేవించండి, స్వయి గమనించండి. వీపు తట్టి ప్రోత్సహించండి.

డీలక్స్ కాఫీకి దీటుగా ఘుమఘుమలాడే మా డీలక్స్ రెడ్‌లేబిల్ పక్క పొడి వున్నదనేది మరువకండి.

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు (ఫోను: 280) నెల్లూరు.

Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A P)